# నేడు మద్యం దుకాణాల టెండర్

# లక్కీడ్రా

జిల్లాలో ఎ4 మద్యం దుకాణాలు మొత్తం
48 గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు
జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి



2లో



కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
సోమవారం 27 అక్టోబర్ 2025 | 16 పేజీలు

## చత్తీస్‌ఘడ్‌లో 71మంది మావోయిస్టులు

# లొంగుబాటు



### మూడు ఎకె 47, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు అప్పగింత..

2లో



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండు సంవత్సరాలుగా అనుసరిస్తున్న వ్యూహాత్మకమైన అపరేషన్ కగార్‌లో భాగంగా మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న, ఇతర మావోయిస్టు నేతల అడుగు జాడల్లోనే మరికొంత మంది మావోయిస్టులు దండకారణ్య ప్రాంతానికి చెందిన నేతలు, సభ్యులు ఆదివారం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్, నారయణ్‌పూర్ జిల్లాలకు చెందిన డివిజన్ కమిటీ నాయకులు, అందులో కొంతమంది ముఖ్యులు పోలీస్ ఉన్నతాధికారుల ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయారు.

## కొట్టుకుపోయిన తారురోడ్డు..

తప్పని తిప్పలు బావుసాయిపేట వెంకట్రావుపేటల మధ్య ప్రమాదంగా రోడ్డు .. మరమ్మతులు మరిచిన అధికారులు తాత్కాలిక రోడ్డు వేయాలని స్థానికుల వేడుకోలు



2లో

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వానకాలం ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు తార్డు రోడ్డు కొట్టుకుపోయింది. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణించే రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. మండలంలోని బావుసాయిపేటవెంకట్రావుపేట గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ప్రజలకు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామాల మధ్య ఉన్న మూలవాగు సమీపంలో తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డు వెంట ద్విచక్ర వాహనాలు మినహా పెద్ద వాహనాలు రాకపోకలు సాగించేం దుకు వీలులేకుండా పోయింది.



2లో

## ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్‌ను తీర్చిదిద్దుతాం.

## నిజాయితీగా సేవలందిస్తాం..

అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల నమ్మకాన్ని వమ్ము చేయబోము..

ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి.. మేమెంటో చూపిస్తాం..

జగిత్యాల ఓటర్ల బలంతో మా ప్యానల్ గెలుపు ఖాయం..

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేందర్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో పాటు గాదే కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించడం అభినంద నీయం మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు అందించారన్నారు. అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.



## పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతోనే ఐక్యరాజ్య సమితిలో మాట్లాడే అవకాశం

యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యం పెద్దపల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రతినిధిగా మాట్లాడే అవకాశం దక్కిందని, ఆర్థిక వ్యవస్థ, ప్రస్తుత సవాళ్లు అనే అంశంపై తాను ప్రసంగించడం తనకు ఎంతో గర్వంగా ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న అనుభవాలను, పెద్దపల్లి అభివృద్ధి పట్ల తాను చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు.

# చత్తీస్‌ఘడ్‌లో 71మంది మావోయిస్టులు లొంగుబాటు..

### మూడు ఎకె 47, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు అప్పగింత..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండు సంవత్సరాలుగా అనుసరిస్తున్న వ్యూహాత్మకమైన అపరేషన్ కగార్‌లో భాగంగా మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సొనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న, ఇతర మావోయిస్టు నేతల అడుగు జాడల్లోనే మరికొంత మంది మావోయిస్టులు దండకారణ్య ప్రాంతానికి చెందిన నేతలు, సభ్యులు ఆదివారం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్, నారయణ్‌పూర్ జిల్లాలకు చెందిన డివిజన్ కమిటీ నాయకులు, అందులో కొంతమంది ముఖ్యులు పోలీస్ ఉన్నతాధికారుల ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయారు. కాంకేర్ ప్రాంతంలోని దండకారణ్యం నుండి 50మంది నారయణపూర్ ప్రాంతం నుండి 21మంది లొంగిపోగా, వీరిలో 13మంది మహిళ నక్సల్స్ ఉన్నారు. లొంగిపోయిన నక్సల్స్ నుండి మూడు ఎకె 47, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్, పలు రకాల ఇతర అయుదాలు 18 ప్రభుత్వానికి అప్పగించారు. ఇది ఇలా ఉండగా, మహారాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల ముందు మల్లోజుల వేణుగోపాల్ రావు, చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ముందు ఆశన్న లొంగిపోయిన నాటి నుండి ఇరువురు నేతలు రెండు ప్రభుత్వాలకు తమ వెనుక వందలాది మంది మావోయిస్టులు వచ్చి లొంగిపోతారని పోలీస్ ఉన్నతాధికారులకు హామీలు ఇచ్చినప్పటికి ఈరోజు వరకు ఆశించిన రీతిలో మావోయిస్టు దళాలు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల ముందు లొంగు బాటు జరగలేదు. కేంద్ర ఇంటలిజెన్స్ వర్గాల అంచనాల ప్రకారంగా ఒకప్పుడు 121 జిల్లాలలో మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలు ఉండగా, ఇప్పుడు 18 జిల్లాలకు పరిమితమైనట్లు వెల్లడిస్తున్నాయి. అయినప్పటికి నిఘా వర్గాల సమాచారం మేరకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలోని దండకారణ్యాలలో సుమారు ఆరువేల పై చిలుకు మావోయిస్టులు ఉన్నరనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న సమాచారం. ఇంత వరకు లొంగుబాటుకు ఆశించిన మేర దండకారణ్యం నుండి మావోయిస్టు బలగాలు వందల, వేల సంఖ్యలో కదలిరాకపోవడంతో ఆరు రాష్ట్రాలలోని పాలక ప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం మల్లోజుల, తక్కలపల్లిల మాటలు విశ్వసించడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి పోలీస్ బలగాల నుండి ఒక ఉద్యమం బతికి బట్టకట్టాలంటే ప్రాణత్యాగాలు అవసరం లేదని, సెంట్రల్ కమిటీలో గతంలోనే చర్చలు జరిపినట్లు పార్టీ అమోదించినట్లు సోనుదాదా, ఆశన్నలు చెబుతున్న మాటలు లొంగుబాటు పర్వంలో నిజాలు కాదని తెలుస్తుందని ప్రజాసంఘాలు వాపోతున్నాయి. లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు చెప్పిన మాటలే నిజమైతే ఇప్పటివరకు సుమారు మూడు, నాలుగు వేల మంది మావోయిస్టులు లొంగిపోవల్సి ఉంది. పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు ఆశించిన మేర లొంగుబాట్లు లేకపోవడంతో లొంగిపోయిన నేతలు చెబుతున్న మాటలు కట్టుకథలేనని మేధావి వర్గాలు, ప్రజాసంఘాల నేతలు వాపోతున్నారు. 70 సంవత్సరాల మావోయిస్టు ఉద్యమాన్ని ఒక్కసారిగా కూకటి వేళ్లతో పీకడమనేది. ఉద్యమాల చరిత్రలో ఇంత వరకు పురుడు పోసుకోలేదని, ఇప్పటికి జరగలేదని ప్రజాసంఘాలు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో కొన్ని రాష్ట్రాలలో మాత్రమే అబివృద్ధికి మావోయిస్టు ఆటంకంగా మారి, అంతర్గత భద్రతకు పదే పదే ముప్పు వాటిళ్లచేస్తున్నారని, 2026 మార్చి 31నాటికి మవోయిస్టు రహిత దేశంగా ప్రశాంత ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే అపరేషన్ కగార్‌ను అమలు చేస్తున్నట్లు క్రేంద్ర ప్రభుత్వం పలు సందర్బాల్లో పదే పదే ప్రకటించింది. ఇప్పటికి కేంద్ర కమిటీ నాయకులలో ఇంక 12మంది ఉన్నారని, రాష్ట్ర కమిటీలకు సమన్వయంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కరీంనగర్ పాత జిల్లా పరిదిలోని జగిత్యాల ప్రాంతానికి చెందిన తిప్పిరి తిరుపతిని మావోయిస్టు కేంద్ర కమిటీ నేతగా బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు ఇంక ఐదు మాసాలు మాత్రమే మిగిలిపోవడంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో రానున్న రోజుల్లో ఎలాంటి ముప్పు ముంచకొస్తుందోనన్న భయంతో ప్రజాసంఘాలు దీర్ఘ ఆలోచనలో పడ్డాయి.



# ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్‌ను తీర్చిదిద్దుతాం...

ఈ సందర్భంగా వెలిచలా రాజేందర్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే ఇతర బ్యాంకుల కంటే మరింత మెరుగ్గా అత్యుత్తమ బ్యాంకుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తమ ప్యానెల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని ఏలాంటి మచ్చలేని వారు తమ ప్యానల్ లో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల ఓటర్ల అదనపు బలంతో తమ ప్యానెల్ కచ్చితంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెరికల్ లాంటి ఇద్దరు యువకులు గాదె కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడంతో పాటు మంచి వ్యక్తులను ప్రతిపాదించడం 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చిందని రాజేంద్రరావు సంతోషం వ్యక్తం చేశారు. గాదే కార్తీక్ తండ్రి గాలి వేణుగోపాల్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా పని చేశారని తెలిపారు. అనిల్ కుమార్ కౌన్సిలర్ గా పని చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతోపాటు వీరిద్దరి కృషి వల్ల జగిత్యాల నియోజకవర్గం నుంచి 80!! ఓట్లు తమ ప్యానెల్ సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులకు ఆశీస్సులు అందజేశారని తెలిపారు. మంత్రులు విప్ ప్యానల్ గెలిచి రావాలని ఆశీర్వాదం అందించడం తమకు ఎంతో రెట్టింపు ఉత్సాహాన్ని బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు చెప్పారు. తమ ప్యానెల్ లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వారు ఉన్నారని అదేవిధంగా గతంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉన్నవారు ఉన్నారని దీనికి తోడు కాంగ్రెస్ బావాజాలం.. కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్నవారు ఉండడం తమకు ఎంతో కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన వారి పనితీరు తమ ప్యానెల్ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆలోచన తీరు పనిచేసే విధానము నిజాయితీ ని చూసి అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆశీర్వదించి పట్టంకట్టాలని వెలిచాల రాజేంద్రరావు విజ్ఞప్తి చేశారు. తమ ప్యానల్ అభ్యర్థులతో అర్బన్ బ్యాంకు దశ దిశను మార్చి వేస్తామని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటలైజేషన్ సిస్టం ప్రవేశపెడతామని రాజేంద్రరావు ప్రకటించారు. ఒకటి రెండు రోజుల్లో తమ మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. గతంలో కొందరి ప్రమేయం వల్ల అవినీతి ఆరోపణలు అనేకం వచ్చాయన్నారు. అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల లో అభద్రత భావాన్ని పెంచేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. డిపాజిటర్లు ఇన్వెస్టర్లు భయాందోళనలు చెందేలా కొంతమంది వ్యవహరించారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన నిజాయితీవంతమైన పట్టుదలతో వచ్చిన తమ ప్యానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆదరించాలని కోరారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక్క ఛాన్స్ ఇస్తే అర్బన్ బ్యాంకు రూపురేఖలే మారుస్తామని అనేక సంస్కరణలు తీసుకొస్తామని రాజేంద్రరావు హామీ ఇచ్చారు. ప్యానల్ అభ్యర్థులంతా పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్, కనకరాజు, పొన్నం మధు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన తారురోడ్డు..

### తప్పని తిప్పలు బావుసాయిపేట వెంకట్రావుపేటల మధ్య ప్రమాదంగా రోడ్డు .. మరమ్మతులు మరిచిన అధికారులు తాత్కాలిక రోడ్డు వేయాలని స్థానికుల వేడుకోలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వానకాలం ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు తార్డు రోడ్డు కొట్టుకుపోయింది. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణించే రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. మండలంలోని బావుసాయిపేటవెంకట్రావుపేట గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ప్రజలకు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామాల మధ్య ఉన్న మూలవాగు సమీపంలో తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డు వెంట ద్విచక్ర వాహనాలు మినహా పెద్ద వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీలులేకుండా పోయింది. ద్విచక్రవాహనాలు సైతం వాగులో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బావుసాయిపేట, రామన్నపల్లే గ్రామాల ప్రజలతో పాటు సమీపంలో ఉన్న గిరిజన తండవాసులు సైతం మండల కేంద్రానికి వెళ్లెందుకు ఈ ప్రధాన రహదారి గుండానే ప్రయాణించాల్సిన పరిస్థితి. కాని ఇటీవల కురిసిన వర్షాలకు తారు రోడ్డు కొట్టుకుపోవడంతో ఇబ్బందులు ఎదురొంటున్నారు. అదేవిధంగా వేములవాడ పుణ్యక్షేత్రానికి, చందుర్తి మండలానికి వెళ్లేందుకు ఈ రహదారి వెంటన వెళ్లాల్సి ఉండగా, రోడ్డు సరిగ్గాల లేకపోవడంతో చుట్టూ తిరిగి సుద్దాల మీదుగా వెళ్లుతున్నారు. గతంలో మూలవాగు పై పలు వంతెనల నిర్మాణం కోసం రూ.52 కోట్లు మంజూరైనప్పటికీ, ప్రభుత్వం మారడంతో నిధులు కాస్త మిగిలిపోయాయి. అప్పటి నుంచి మూలవాగు పై ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేదు. రోడ్డు కొట్టుకు పోవడంతో ప్రమాదకరంగా మారిందనీ, ఇతర ప్రాంతాల వాసులు రాత్రి పూట వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు కొట్టుకుపోయిన ప్రదేశంలో బారికేడ్లు ఏర్పాట్లు చేసినప్పటికి, గ్రామాల మధ్య రాకపోకలకు తాత్కాలిక రోడ్డు వేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తాత్కాలిక రోడ్డు వేసి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నేడు మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

### జిల్లాలో ఎ4 మద్యం దుకాణాలు మొత్తం 48గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న ఎ4 మద్యం షాపుల లక్కీ డ్రా సోమవారం ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు లక్కీ డ్రాను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో రేపు సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి తీయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.

# పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతోనే ఐక్యరాజ్య సమితిలో మాట్లాడే అవకాశం

### యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యం పెద్దపల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రతినిధిగా మాట్లాడే అవకాశం దక్కిందని, ఆర్థిక వ్యవస్థ, ప్రస్తుత సవాళ్లు అనే అంశంపై తాను ప్రసంగించడం తనకు ఎంతో గర్వంగా ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న అనుభవాలను, పెద్దపల్లి అభివృద్ధి పట్ల తాను చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు. పెద్దపల్లి ప్రజల విశ్వాసం వల్ల నాకు ఈ వేదిక దక్కిందని, అందుకే ఆ అనుభవాలను, ఆ ఆలోచనలను ప్రజలతో పంచుకోవడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. కాకా వెంకటస్వామి పెన్షన్ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, జెనీవాలో కూడా ప్రసంగించారని, 40 ఏళ్ల తర్వాత మన తెలంగాణ నుంచి మళ్లీ తాను ఐక్య రాజ్య సమితి వేదికపై మాట్లాడడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇటీవల దుబాయ్‌లోని ఇన్వెస్టర్లను కలిసి, పెద్దపల్లి, మంచిర్యాల ప్రాంతాల్లో పెట్టుబడుల అవకాశాల గురించి వివరించానని, ఇది యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ఒక సానుకూల అడుగు అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌కు పోటీ చేసినప్పుడు నా ప్రధాన ఎజెండా యువత ఉపాధి కల్పించడమేనని అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50,000 ప్రభుత్వ ఉద్యోగాల నియామకం పూర్తి చేసిందని, గ్రూప్1, గ్రూప్2 పరీక్షల ఫలితాలు వచ్చాయని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ 10,000 మందికి పైగా యువతకు ఉపాధి కల్పించే మెగా జాబ్ మేళా నిర్వహించారని, ఇది ఎంతో గొప్ప కార్యక్రమమని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామిని కోరానని తెలిపారు. రామగుండం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు కోసం కృషి కొనసాగుతోందని, ఎన్ని అడ్డంకులు ఉన్నా, కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫిజిబిలిటీ రిపోర్ట్ సమర్పణ దశలో ఉందన్నారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ హెడ్‌ఆఫీస్‌ను రామగుండంకు మార్చడం ద్వారా యూరియా సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించ గలమన్నారు. రామగిరి ఖిల్లాను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు 5 కోట్ల నిధులతో రోప్‌వే ప్రాజెక్టు సహా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషణ భూషణవేన రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కలువల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

### పెద్దపల్లి ఎంపీకి జర్నలిస్టు ల సన్మానం...

నూతన ప్రెస్ క్లబ్ ఏర్పడ్డ తర్వాత మొదటిసారి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకి జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ మీట్ అనంతరం ఆయనను సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు.



# ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్‌ను తీర్చిదిద్దుతాం

-నిజాయితీగా సేవలందిస్తాం

-అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల నమ్మకాన్ని వమ్ము చేయబోము

-ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి.. మేమేంటో చూపిస్తాం..

-జగిత్యాల ఓటర్ల బలంతో మా ప్యానెల్ గెలుపు ఖాయం.

-కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిశాల రాజేందర్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో పాటు గాదే కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించడం అభినందనీయమంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు అందించారన్నారు.అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే ఇతర బ్యాంకుల కంటే మరింత మెరుగ్గా అత్యుత్తమ బ్యాంకుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తమ ప్యానెల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని ఏలాంటి మచ్చలేని వారు తమ ప్యానెల్ లో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల ఓటర్ల అదనపు బలంతో తమ ప్యానెల్ కచ్చితంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెరికల్ లాంటి ఇద్దరు యువకులు గాదె కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడంతో పాటు మంచి వ్యక్తులను ప్రతిపాదించడం 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చిందని రాజేంద్రరావు సంతోషం వ్యక్తం చేశారు. గాదె కార్తీక్ తండ్రి గాలి వేణుగోపాల్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా పని చేశారని తెలిపారు. అనిల్ కుమార్ కౌన్సిలర్ గా పని చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతోపాటు వీరిద్దరి కృషి వల్ల జగిత్యాల నియోజకవర్గం నుంచి 80శాతం ఓట్లు తమ ప్యానెల్ సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులకు ఆశీస్సులు అందజేశారని తెలిపారు. మంత్రులు విప్ ప్యానల్ గెలిచి రావాలని ఆశీర్వాదం అందించడం తమకు



ఎంతో రెట్టింపు ఉత్సాహాన్ని బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు చెప్పారు. తమ ప్యానెల్ లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వారు ఉన్నారని అదేవిధంగా గతంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉన్నవారు ఉన్నారని దీనికి తోడు కాంగ్రెస్ బావాజాలం.. కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్నవారు ఉండడం తమకు ఎంతో కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన వారి పనితీరు తమ ప్యానెల్ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆలోచన తీరు పనిచేసే విధానము నిజాయితీ ని చూసి అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆశీర్వదించి పట్టంకట్టాలని వెలిచాల రాజేంద్రరావు విజ్ఞప్తి చేశారు. తమ ప్యానల్ అభ్యర్థులతో అర్బన్ బ్యాంకు దశ దిశను మార్చి వేస్తామని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటలైజేషన్ సిస్టం ప్రవేశపెడతామని రాజేంద్రరావు ప్రకటించారు. ఒకటి రెండు రోజుల్లో తమ మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. గతంలో కొందరి ప్రమేయం వల్ల అవినీతి ఆరోపణలు అనేకం వచ్చాయన్నారు. అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల లో అభద్రత భావాన్ని పెంచేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. డిపాజిటర్లు ఇన్వెస్టర్లు భయాందోళనలు చెందేలా కొంతమంది వ్యవహరించారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన నిజాయితీవంతమైన పట్టుదలతో వచ్చిన తమ ప్యానెల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆదరించాలని కోరారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక్క ఛాన్స్ ఇస్తే అర్బన్ బ్యాంకు రూపురేఖలే మారుస్తామని అనేక సంస్కరణలు తీసుకొస్తామని రాజేంద్రరావు హామీ ఇచ్చారు. ప్యానల్ అభ్యర్థులంతా పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణీత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్, కనకరాజు, పొన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పాము కాటుకు చిన్నారి మృతి

-ఆశిరెడ్డిపల్లెలో విషాదం

చందుర్తి అక్టోబర్ 26 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేకూట వేదాన్వి రెండు సంవత్సరాల చిన్నారి పాముకాటు తో మృతి చెందింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చిన్నారి వేదాన్వీ ఇంటి ముందు శనివారం రాత్రి ఆడుతుండగా రాత్రిపూట పాము కాటు వేయడంతో గట్టిగా ఏడవడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఏదో విష పురుగు కొట్టిందని కుటుంబ సభ్యులు నిర్ధారణ చేసుకొని వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చిన్నారికి పాము కాటు వేసిందని పాప పరిస్థితి విషమంగా ఉందని ఎల్లారెడ్డి పేటకు తరలించాలని సూచించగా అంబులెన్సులో చిన్నారిని తీసుకుని వెళు తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి రమేష్ ఉపాధి నిమిత్తం గత ఆరు నెలల క్రిందట జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్ళాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. చిన్నారి మృతితో తల్లి సుమలత రోదనలు మిన్నంటాయి.

# 100 గ్రాముల గంజాయి పట్టివేత

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని వెంగళాయి పేట గ్రామంలో ఇద్దరు వ్యక్తుల నుండి 100 గ్రాముల నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వెంగలాయిపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా మోటార్ సైకిల్ పై కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద నిషేధిత 100 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భర్తతో గొడవపడి భార్య ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భర్తతో గొడవపడి భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలం లోని చిల్వాకోడూర్ లో చోటు చేసుకుంది.ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిల్వాకోడూరు గ్రామానికి చెందిన ఏల్లందుల రాజేశ్వరి(50) భర్త సత్తయ్య నిత్యం మద్యం తాగుతుండగా మానేయాలని తాగవద్దని అనటంతో భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మనస్థాపన్న చెందిన రాజేశ్వరి శనివారం రోజున మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారకమందు తాగింది. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల కు తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్లోని ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందింది. కొడుకు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ధూపదీప ఆలయంగా ఎంపిక

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేటమండలకేంద్రంలోనిశ్రీరామాంజనేయ స్వామి ఆలయం ధూప దీప నైవేద్యం పథకానికి ఎంపికైనట్లు ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు. ఈ మేరకు ఆలయ అర్చకుడు రాజప్రకాశ్ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపథకం ద్వారా ధూప దీప నైవేద్యం కోసం ప్రతి నెలా రూ. 10 వేలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ బండ నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ రుక్మిణి, ఏఎంసీ డైరెక్టర్లు నాయిని ప్రభాకర్రెడ్డి, మాందాల లింభయ్య, సత్యం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# మహాసభలను విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

కోనరావుపేట ప్రభాతవార్త:



ఈ నెల 29,30 తేదీల్లో సిరిసిల్లలో జరుగనున్న మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కోనరావుపేటమండలకేంద్రంలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో సీఐటీయూ మహాసభలను నిర్వహి స్తున్నారు. సిరిసిల్లలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులుఎగమటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం యూనియన్ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మధ్యాహ్న భోజన కార్మికులు బాలమణి, పులి వసంత, వెంకటలక్ష్మి, పద్మ, దేవయ్య. తదితరులు పాల్గొన్నారు.

# చేపలకు వెళ్లి మృత్యువాత

బుగ్గారం ప్రభాస్ వార్త:



బుగ్గారం మండల కేంద్రం యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన గజ్జల సత్యనారాయణ శనివారం రోజున సాయంత్రం 4 గంటల సమయంలో యశ్వంతరావుపేట గ్రామ శివారు లోని జల సొద వాగులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినాడు. అతని భార్య జమున ఫిర్యాదు మేరకు ఎస్సై గుంగటి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఆలయంలో చోరీ

-గ్రామస్తులకు చిక్కిన దొంగ

-మేడిపల్లిలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆలయంలో రాత్రి పది గంటలకే జరిగిన సంఘటన

మెట్ పల్లి,ప్రభాతవార్త:





దొంగలకు దొరికిందే అదనుగా ఆలయాలను కూడా వదిలిపెట్టకుండా...మండలంలోని మేడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన ముగ్గురిలో ఒక వ్యక్తి గ్రామస్తులకు చిక్కిన సంఘటన శనివారం రాత్రి పదిగంటలకే చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..గ్రామస్తుల కథనం ప్రకారం..మెటుపల్లి పట్టణానికి దగ్గరలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మేడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ తలుపుల తాళం పగులగొట్టి,స్వామి వారి నగలు ఎత్తుకెళ్లడంతో పాటు,హుండీ నగదు దోచుకెళ్లగా,విషయాన్ని గమనించిన గ్రామస్తులు వారిని వెంబడించడంతో, అందులో ఒక వ్యక్తి గ్రామస్తుల చేతికి చిక్కడంతో అతడిని పోలీసులకు అప్పగించారు.కాగా ఇదే ఆలయంలో చోరీ జరగడం ఇది మూడవసారి అని, దోపిడీ దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, రాత్రి వేళల్లో పోలీసులు నిఘా పెంచాలని గ్రామస్తులు కోరారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయండి

### కొలికపోగు కాంతారావు పిలుపును

*దమ్మపేట, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):* సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్‌లో లక్షలాది మందితో చేపట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ స్టేట్ సెక్రెటరీ కొలికపోగు



కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం దమ్మపేటలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొలికపోగు కాంతారావు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగం పైన, న్యాయవ్యవస్థ పైన, దళితుల ఆత్మగౌరవ అస్తిత్వం పైన జరిగిందని భావిస్తూ మండలం నుండి భారీ సంఖ్యలో చలో హైదరాబాద్ విజయవంతం చేయలని అన్నారు. దళిత వర్గాలు, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు పూర్తి సమయం కేటాయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలికపోగు అశోక్ కుమార్, కొలికపోగు ముసలయ్య, రవి, రావూరు వీరయ్య, రాయల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి

### పార్టీ జెండా ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):* అశ్వారావుపేట బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లికి పూలమాల వేసి జై తెలంగాణ నినాదాలతో బిఆర్ఎస్ కేంద్ర పార్టీ ఆదేశాలతో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ



ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు ఆదేశాను సారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపారు. రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల తరుణంలో గ్రామ గ్రామన బిఆర్ఎస్ పార్టీ విజయవంతం కోసం శక్తివంచన లేకుండా కృషిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన వ్యవస్థలు నిద్రపోతున్నామని వీటిని పారాదోలాలి అని కోరారు. ఇట్టి ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన శిఖరంల నిలబడే ప్రభుత్వం గులాబీ ప్రభుత్వం అని తెలంగాణ ప్రజలు ప్రతియొక్క పల్లె ప్రజానీకం తెలుసుకున్నారు అని అన్నారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ఆయుధంతో గట్టిగా బుద్ది చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, వగ్గెల పూజ, మందపాటి రాజమోహన్ రెడ్డి, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, జ్యోత్స్న భాయ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*కథలాపూర్, ప్రభాతవార్త :* కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం కథలపూర్ మండలం పోసానిపేట గ్రామంలో గ్రామస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం




నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మాజీ సర్పంచ్ గంగారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, సతీష్, గ్రామ సభ్యులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ బల్లల కోసం నగదు వితరణ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):* స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో స్టీల్ బల్లల నిమిత్తం అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజ్ నగదు వితరణ చేశారు. ఆదివారం స్థానిక దేవస్థాన ప్రాంగణంలో దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్‌కి బల్లల నిమత్తం దేవరాజ్ రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, భోగవల్లి రాంబాబు, దూబగుంట్ల శ్రీను, జల్లిపల్లి ఖాదర్‌బాబు, సమయమంతుల సత్యనారాయణ, గుడివాడ సతీష్, కంచర్ల కిరణ్, కాకి రాము, శీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంకు కంద్రికగూడెం వాసుల పాదయాత్ర

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):* భద్రాచలం శ్రీ సీతారామచంద్రుల దేవాలయాన్ని దర్శించుకునేందుకు కంద్రికగూడెం రామభక్తులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం అశ్వారావుపేటకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కంద్రికగూడెం గ్రామానికి చెందిన దాదాపు 150 మంది రామ భక్తులు రాములోరి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. పేటకు చేరుకున్న వీరికి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రామ భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, ఇతర కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం పురస్కారం అందుకున్న ఆలపాటి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :* దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ ఫెడ్ అడ్వైజరి కమిటీ సభ్యుడు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కు రైతు నేస్తం, ముప్పాళ్లవరపు ఫౌండేషన్ సంయుక్తంగా రైతు నేస్తం పురస్కారానికి ఎంపిక చేసిన పాటకులకు విధితమే. ఈ పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్ స్వర్ణ భారతి ట్రస్ట్ భవన్ లో నిర్వహించారు. అవార్డు ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ఆలపాటికి రైతు నేస్తం పురస్కారాన్ని అందించారు. పురస్కారాన్ని అందుకున్న ఆలపాటి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు, ఆలపాటి అభిమానులు హైదరాబాద్ తరలి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోరుట్ల వార్త



## ఈ నెల 30న రాగోజిపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

*భీమారం, (ప్రభాతవార్త):* భీమారం మండలంలోని రాగోజిపేట గ్రామంలో ఈ నెల 30న జిర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ



మెగా వైద్య శిబిరానికి డాక్టర్ ప్రశాంత్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ వెంకటేష్ (జనరల్ సర్జన్), డాక్టర్ రాజశేఖర్ (దంత వైద్య నిపుణులు), డాక్టర్ శ్రీకాంత్ (పిల్లల వైద్యులు) హాజరవుతున్నారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉరుమడ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లహరిక మారుతి గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి సయ్యద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, కొత్తపెల్లి అజయ్ కుమార్, సుధవేణి నరసయ్య, ఎండి అమీర్, అడ్డగట్ల ప్రేమ్, ఆర్ఎంపి వైద్యులు ఎండి ఇస్మాయిల్, ప్రసాద్, బాలసాని మనోజ్, బందెల భూమయ్య, గాంధరి చిరంజీవి, ప్రసాద్, కాటిపెల్లి భాస్కర్, భూపతి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుల ఆత్మీయుల సమ్మేళనంకు తరలిన శ్రీనివాసులు

*కోరుట్ల టౌన్, (ప్రభాతవార్త) :* సమాజ సేవ కోసమే శ్రీనివాసుల సంస్థ జీవం పోసుకుందని కోరుట్ల శ్రీనివాసుల ఇంచార్జి శ్రీరాముల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్లో జరిగే శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం కు కోరుట్ల నుండి సుమారుగా 200 వరకు శ్రీనివాసులు తరలి వెళ్లారు. శ్రీనివాస సంస్థ చైర్మన్ ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 28 వాట్సాప్ గ్రూపులో 22 వేల 600 మంది శ్రీనివాసుల పేరుతో గ్రూపును క్రియేట్ చేయడం జరిగిందన్నారు. శ్రీనివాసులు అందరూ ఒకే వేదికపై కలిసి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ను నెలకొల్పుతామన్నారు. ఆధ్యాత్మిక తో పాటు సామాజిక సేవారంగంలో ముందుకు నడవడం సమాజంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయడం లక్ష్యంగా శ్రీనివాసుల సంస్థ పనిచేస్తుందని చెప్పారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసేందుకు శ్రీనివాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. శ్రీనివాసుల ఆధ్వర్యంలో రక్తదానంతో పాటు అన్నదాన కార్యక్రమాలు విద్యార్థులకు విద్య క్రీడా ప్రోత్సాహకాలు, ఆధ్యాత్మిక ఐక్యత, సమాజ హితం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోరుట్ల శ్రీనివాసుల బృందం వారు మాట్లాడుతూ శ్రీనివాసులు ఎల్లప్పుడూ రాజకీయ,వ్యాపార,సామాజిక,క్రీడా, దైవత్మిక రంగాలలో ఎల్లప్పుడూ ముందు ఉన్నారని తెలియజేస్తూ..జీవితం ప్రయాణిస్తున్న నావ లాంటిదని అందులో ఎన్ని ఒడి దుడుకులు ఉన్నా మనం చేసే సేవ మాత్రమే భావితరాలకు మార్గదర్శకంగా ఉంటారని తెలిపారు.



# మహేశ్వరం గ్రామంలో భగవద్గీత ప్రచారం

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నర్సంపేట మండలం లోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి కి ప్రత్యేకంగా దీపాలు, వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానం కు గుర్తు అని మంగళవారం మోక్షం కు గుర్తు అని తెలుసుకోవడం మంచిదన్నారు. ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిదలను వాడే వారు. రెండు వత్తులు జీవాత్మ ఆత్మ ల కలయిక కు గుర్తువత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాగ్ని కి గుర్తు, నూనె మనిషి



జీవితం కు, జన్మ కు కారణమైన కర్మ ను ఇక్కడ నూనె గా భావించాలి. దీపం వెలుగుట గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలన్నారు. అంటే జీవుడు ఆత్మ తో యోగం అవ్వాలి. అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారు. రెండు వత్తులు కాలిపోవుట ప్రమిద లో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలి. అంటే మనిషి కి కర్మ అయిపోతే చనిపోతాడు. అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందుతుందని, మనిషి తల లో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే.. విడిచి పెట్టాలి. అపుడు ఆ దేహం లో ఇక జీవం లేదు అని మట్టి ప్రమిద లను మట్టి లో కలిపివేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాళయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్ష్మి శ్రీ, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పావక్క లు పాల్గొన్నారు.

## విద్యార్థిచే మొక్కలు నాటిన వన ప్రేమికుడు సమ్మయ్య

నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు బైరు లావణ్య సుధాకర్ వారి కోరిక మేరకు విద్యార్థి బైరు రిత్విక జన్మదిన సందర్భంగా జీవశాస్త్రం సబ్జెక్ట్ ఉపాధ్యాయులు రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కొన్ని పండ్ల మొక్కలు కొన్ని పూల మొక్కలు విద్యార్థి రిత్వికతో ఆదివారం మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించి మంచి వాతావరణం అందించడం కోసం పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిచే బర్త్డే సందర్భంగా మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలన్నీ కాపాడితే అవి మనల్ని రక్షి స్తాయి అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి పట్టుదలతో విద్యను అభ్యసించి విద్యావంతులు కావాలని పేరు ప్రతిష్టలు తేవాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య విద్యార్థి రిత్వికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా మొక్క నాటిన రిత్వికను ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన వన ప్రేమికుడు సమ్మయ్యని పాఠశాల ప్రిన్సిపాల్ జి . శ్రీదేవి, ఏటీపీ రజిని, డి దబ్బు రజిత, బోధన, బోధన నేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. రిత్విక తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ

## సాధనకు కృషి చేయాలి

**జిల్లా అధ్యక్షులు మ్నాకాల యాదగిరి**

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. మండల స్థాయి సమీక్ష సమావేశం ఇన్చార్జి నర్మెట యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మాదరపు మాణిక్యం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి, మండల స్థాయి , జిల్లా స్థాయి స్థాయి వరకు ప్రతి ఒక్క యువజన సంఘం సభ్యులు తప్పనిసరిగా సంఘ ప్రాథమిక సభ్యత్వం కలిగియుండి, ఆయా స్థాయిలలో ఉన్నత పదవులు పొందుటకు అర్హులని, సంఘం పటిష్టంగా ఉండాలంటే సభ్యులకు సభ్యత్వం అన్నది కీలకమని, యువజన సంఘంలో సభ్యులుగా గుర్తింపబడాలంటే సభ్యత్వాన్ని ప్రాథమికంగా తీసుకోవడం జరుగుతుందని, సభ్యత్వం పొందకుండా సంఘ నిర్మాణం సాధ్యం కాదని, సంఘ భవిష్యత్తు ప్రణాళిక బద్ధంగా ఉంటుందని, సంఘ సభ్యత్వం లేకుంటే సభ్యులకు బాధ్యత లేకుండా పోతుందన్నారు, అనంతరం సంఘ నిర్మాణం భవిష్యత్తు ప్రణాళిక కొరకు కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులుగా నర్మెట్ట యాదగిరి, సాధు నర్సింగరావు, రూపిక శ్రవణ్, కన్నం సందీప్, మంచాల హరీష్‌లను ఎన్నుకున్నారు టి సాయిబాబు, సొరపు సాంబరాజు, జల్లె బాలకృష్ణ, బాకి సాయికుమార్, ఆరకాల కృష్ణ,జే రాజు, ఎస్ రాజు, కే శాంసన్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా ఇన్చార్జి దళితరత్న కళ్ళే పెళ్లి. ప్రణయ్ దీప్ మాదిగ అన్నారు. ఆదివారం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్1న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ప్రజాస్వామ్యం పై దాడిగానేభావిస్తూ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ హైదరాబాదులో జరిగే మహార్యాలీకి తమిళనాడు. కర్ణాటక. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు చీఫ్ బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిమీద తక్షణమే చట్టపరమైన చర్య తీసుకోవాలని, ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద, ప్రధానంగా రాజ్యాంగంపై దాడిగా చూడాలని, దాడిని నిరసిస్తూ మండల కేంద్రాల ముందు మూడు డిమాండ్స్‌తో మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలన్నారు. అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో న్యాయవిచారణ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ ఉద్యమ ప్రతినిధులు బురుగు రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ పులి బన్నీ అఖిల్, కొలగాని స్వామి మాదిగ, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దాం

తొర్రూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త




అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దామని మేరా యువ భారత్ వాలంటీర్ బానోత్ వీరన్న నాయక్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ డిగ్రీ కళాశాలలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ఆదివారం విజిలెన్స్ డే పై ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం ఈనెల 31ను పురస్కరించుకొని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని, దీని ఇతివృత్తం అదేవిధంగా అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలంటే అది కేవలం యువతతోనే సాధ్యమని, విజిలెన్స్ మన ఉమ్మడి బాధ్యత అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శ్రీజ్యోతి, రవితేజ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదు..

మహాముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ప్రజలెవరు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారిణి జాడి స్వాతి, సెక్షన్ అధికారిణి ఈ.అర్చన, బీట్ అధికారి కె.సంజీవ్‌లు తెలిపారు. కాటారం రేంజ్ పరిధిలోని మహాముత్తారం మండలంలోని జీలపల్లి, లింగాపూర్, ప్రతాపగిరి అటవీ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతుందని కావున ప్రజలు, పశువుల, మేకల కాపరులు అడవి లోపలికి వెళ్లరాదని హెచ్చరిక బోర్డును జారీ చేశారు. వ్యవసాయ భూముల వద్ద పొలాల చుట్టూ కరెంట్ తీగలు పెట్టవద్దని సూచించారు. ఎవరైనా ఏ విధముగా నైనా పులికి హానీ తలపెట్టాలని ప్రయత్నిస్తే చట్టరీత్యా కఠిన శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. అనుకోని సమయంలో ఎవరికైనా పులి ఎదురైతే పులి కల్లలోకి నేరుగా చూడవద్దని, వెనక్కి తిరుగవద్దని, వెనక్కి వెనక్కి నడవాలని, పరుగెత్తవద్దని, పెద్ద పెద్ద శబ్దం చేయాలని సూచించారు. ఎవరికైనా పులి గురించి సమాచారం తెలిస్తే సంబంధిత అటవీ అధికారులను వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఒంటరి రాజు ఒంటరి అశోక కుటుంబాలను ఆ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. వారి తండ్రి అయిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఒంటరి కొమురయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి



నివాళులర్పించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్,తూటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్, నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ పెద్ద వీరు, లావుడ్యా వెంకన్న, ఈర్ల శ్రీను, ఇస్లావత్ స్వామి నాయక్, ఇస్లావత్ వీరు, ఒంటరి బాబు, షేక్ కయాజ్, తేజవత్ శివ, బాధవత్ కిషోర్, కొర్ల శివ, బాధవత్ సురేష్, తేజవత్ రాజు, పడిదం రాకేష్, గోడిశాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ దెబ్బకు రైతు విల విల

గోవిందరావుపేట ప్రభాతవార్త




మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో ఉన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాన్ దెబ్బతో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరి రైతన్న విలవిల లాడుతున్నాడు. ఆదివారం మండలంలోనిపసర, చల్వాయి, గోవిందరావుపేట, మొద్దుల గూడెం,గాంధీ నగర్ లక్ష్మీ పురం, నేతాజీ నగర్ తదితర గ్రామాల్లో స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరబోస్తూ, సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో, ఆకాశంలో మబ్బులు వస్తుండడంతో ఎక్కడ ధాన్యం తడిసిపోతుందో, వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో, ప్రారంభించకపోవడంతో వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం లేక, రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో, తుఫాన్ ప్రభావంతోఅలెర్ట్ రైతులు కోతలను నిలిపివేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా ముందుకు పోతాం

వెంకటాపురం,ప్రభాతవార్త

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహామూర్తి గులాబీ జెండాను ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగరేలా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రైతులను నట్టేట మోసం చేసిందన్నారు .ప్రతి కార్యకర్త ఎంతో బాధ్యతగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహా మూర్తి, ముదుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యువ నాయకులు గద్దం వివేక్,మాచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,మాజీ వార్డు సభ్యులు కిరణ్,రాజేష్,కన్నా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,తదితరులు పాల్గొన్నారు.




## పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

ప్రభాత వార్త వాజేడు



మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన తోట్ల గణేష్ (24) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మృతునికి ఆరోగ్యం బాగాలేక ఎవరితో సరిగ్గా మాట్లాడకుండా ఏ పని చేయకుండా ఇంట్లో ఉంటే వాళ్ళ తండ్రి తోట్ల ఐలయ్య మందలించగా శుక్రవారం అర్ధ రాత్రి గంటలకు గడ్డి మందు తాగగా శనివారం ఉదయం తల్లి తండ్రులు గమనించి ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. గతంలో కూడా ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు మృతుని తల్లిదండ్రులు తెలిపారు మృతుడి తండ్రి తోట్ల ఐలయ్య పిర్యాదు మేరకు పేరూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏటూరునాగారంలో నవంబర్ 03న ఐటీడీఏ ముట్టడి

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

వెంకటాపురం,ప్రభాతవార్త



ఐదు దశాబ్దాలుగా ఆదిమతెగలను మహమ్మారి లాగా పట్టి పీడిస్తున్న కులాలను ఎస్టీ హోదా నుండి తొలిగించాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు ఐటీడీ ఏ ముట్టడి కి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేసారు. లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలనీ నవంబర్ 03 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆదివాసీ జాక్ ప్రకటించింది. రాజ్యాంగ బద్ధత లేని లంబాడాలు ఎస్టీ హోదా లో కొనసాగడం కారణంగా ఆదివాసీల అస్తిత్వం పెను ప్రమాదం లోకి నెట్టి వేయబడుతోందని జాక్ నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. ఆధునిక సమాజానికి దూరంగా ఉండే ఆదిమ తెగలలో పట్టణ ప్రాంతాల్లో ఉంటూ వ్యాపార లక్షణాలు కలిగి, రాజకీయ సామాజిక చైతన్యం కలిగిన కులాలను కలపడం నాటి పాలకులు చేసిన చారిత్రాత్మక తప్పిదం అని వారు ఆదివాసీ జాక్ నాయకులు అయిన కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచందర్ రావు, పూనెం సాయి, పర్శిక సతీష్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేఖంగా ఎస్టీ హోదా అనుభవిస్తూ ఆదివాసులను విద్యా, ఉద్యోగాలకు దూరం చేస్తున్న లంబాడాలను తొలిగించే వరకు ఆదివాసీల పోరాటం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు.

## కురుమలు ఐకమత్యం గా ఉండాలి

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్ ఆధ్వర్యంలో కురుమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా నవంబర్ 16 ఆదివారం రోజున జిల్లా కురుమ సంఘం నూతన కమిటి ఎన్నిక జరుపాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన కురుమ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు కంచు ప్రభాకర్ గారు మాట్లాడుతూ... కురుమలు వారి పిల్లలను విద్యావంతులుగా చేయాలని పిలుపు నిచ్చారు. విద్య వాంతులుగా అవుతే మిగతా వాటాలు అవంతటా అవే వస్తాయని అన్నారు. కులం ఐకమత్యం ఉంటే రాజకీయ పార్టీ లు పిలిచి మరి స్థానికసంస్థ ఎన్నికల్లో టికెట్స్ ఇస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లోకురుమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బీర అశోక్, కురుమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రాజ్ కుమార్, దూడల మల్లన్న దేవాలయం మాజీ చేర్మన్ బెల్లం బాలరాజ్, రేషన్ షాప్ డీలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతారాజు రమేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల రాజయ్య తది తరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా కి అడ్డుకట్ట

### పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

### పట్టుబడ్డ పశువులు గోశాలకు తరలింపు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



మల్లంపల్లి,నర్సంపేట క్రాస్ రోడ్ వద్ద 12 ఎద్దుల అక్రమ రవాణాకి పోలీసులు అడ్డుకట్ట వేశారు. విషయం పూర్వపరాలలోకి వెళితే ఉన్నతాధికారుల ఆదేశాల మేర ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మల్లంపల్లి నర్సంపేట క్రాస్ రోడ్డు మీదుగా వెళుతున్న వాహనాలలో పోలీసులు విస్తృత తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో TS24T9203 నెంబర్ గల బొలెరో వాహనంలో (గూడ్స్) మొత్తం 12 ఎద్దులు బంధించి ఉన్న విషయం పోలీసులు గుర్తించారు ఈ వాహనంలో ఉన్న డ్రైవర్ ను, ఎద్దులను తరలిస్తున్న వ్యక్తి మీతో సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఉన్నారు. ఈ ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ పశువులను గోశాలకు తరలించడం జరిగినది. పశువులను నిర్బంధంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట బీసీ ఐక్యవేధిక గ్రామ కమిటీ

### అధ్యక్షుడు కోడెల నరేష్.

మంగపేట అక్టోబర్26, ప్రభాతవార్త.

మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి ఎగ్గడి అర్జున్, కల్లాల రాంబాబు , తోట తిరుపతి, గాదె శ్రీనివాస్, రావులకొలను ఉజ్వల్ చారి అధ్యక్షతన మంగపేట బీసీ ఐక్యవేధిక నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగపేట గ్రామ అధ్యక్షులు గా చల్లా రాంకి , ప్రధాన కార్యదర్శి గా ఎర్రావుల రమేష్, ఉపాధ్యాక్షులుగా జవంగుల రవీంద్ర,చామకూరి కృష్ణ, మానుపల్లి వేణు, కార్యదర్శులు గా పుణ్యం భాస్కర్ లిక్కి రమేష్ రావుల రామస్వామి, సహాయ కార్యదర్శులుగా దాగం శ్యామ్ చిప్ప లక్ష్మీ పతి ప్రచార కార్యదర్శిగా మాదాసి సంతోష్ పానం గౌరయ్య కర్రె రాజు కోశాధికారిగా బద్ది రఘు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండపర్తి సారయ్య మీడియా ఇన్చార్జిగా చిప్ప నరేష్ గౌరవ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు పల్నాటి నరసయ్య తోట రమణ గౌరవ సలహాదారులుగా తోట తిరుపతి తునికి వీరరాఘవచారి నూనె లింగయ్య రావుల శ్రీను,కోడెపాక యాదగిరి,కోమరగిరి కేశవరావు,యూత్ విభాగం గగ్గురి మహేష్, సభ్యులు గా బొల్లె శ్రీను తోగు నరసింహారావు బద్ది సంతోష్ ఎర్రగుల సమ్మయ్య బద్ది వసంత్ కుప్ప నవీన్ కోల ఉదయ్ తిప్పని శ్రావణ్ ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేస్తామని మంగపేట మండలం లో ఉన్నటువంటి బీసీ లు అందరూ ఈ కమిటీలకు సహకరించాలని కోరారు.

### నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య-తిరుమల కూతురు(హాసిక శ్రీ) నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సీనియర్ నాయకులు బుర్రి నరసయ్య, చిట్టూరి అశోక్, పుట్టల మల్లయ్య, మారగోని బాపు( టైలర్), లింగమల్ల దుర్గయ్య(సహారా), యువజన కాంగ్రెస్ నాయకులు కలవచర్ల రజాకర్, గుండాల మహేందర్, జోడ విజేందర్, లింగమల్ల మల్లేష్, టీపీసీసీ సోషల్ మీడియా మహాముత్తారం మండల కో-ఆర్డినేటర్ పుట్టల వెంకటేష్ పాల్గొన్నారు.

## దాన్యం దళారుల పాలవుతుంది

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యంలో కష్టపడి పండించిన రైతుల ధాన్యం దళారులపాలవుతొందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవేదన చెందారు. మండలములోని ముస్కానిపేటలో ఆదివారం రైతులను ఆప్యాయంగా కలుసుకున్నారు.రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం కొనుగోలు సక్రమంగా చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు 1600 నుంచి1700ల వరకు అమ్ముకుని క్వింటాల్ కు ఐదారు వందలు నష్టపోతున్నారని అన్నారు. సన్నవడ్లకు 500ల బోనస్ ఇస్తామని ఎగణామం పెట్టిందన్నారు.రైతులను మోసం చేసిన



కాంగ్రెస్ పతనం తప్పదన్నారు.వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయిందని ప్రభుత్వం త్వరితగతిన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.




## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిచిన లత చంద్రయ్య కూతురు అర్చిత రఘు వివాహానికి కరీంనగర్ డెయిరీ వారు ఆదివారం పుస్తెమెట్టెలు అందజేశారు.కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని రూట్ సూపర్ వైజర్ సతీష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు వెంకట్ రాంరెడ్డి,బాలయ్య, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పయ్యావుల ఎల్లం, కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యములో మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రములో ఆదివారం జరిగిన వివాహ శుభ కార్యములో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనబోయిన రఘుఅర్చిత వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు,పార్టీ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణురావు, నాయకులు జితేందర్ గౌడ్,రవీందర్ రెడ్డి,కేతిరెడ్డి వెంకట నర్సింహ రెడ్డి,సాధుల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఫెడరేషన్ సమితి జిల్లా అధ్యక్షుడుగా కిషన్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



తెలంగాణ బిసి కులాల ఫెడరేషన్ సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడుగా ఎర్రోజు కిషన్ ను ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రానికి చెందిన కిషన్ ను నియమిస్తూ తెలంగాణ బిసి ఫెడరేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్బంగా ఎర్రోజు కిషన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా రు.తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని కిషన్ హామీ ఇచ్చారు.

## నరసింహకి వెండి గిన్నె బహుకరణ

జాజిరెడ్డిగూడెం అక్టోబర్26 (ప్రభాత వార్త)



అర్వపల్లి లోని గోపాలపురం కు చెందిన దివంగత కానిస్టేబుల్ దావుల పెద్ద వీరప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన భార్య దావుల శ్రీలత ఆదివారం అర్వపల్లి లోని యోగానందా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి రూ 12 వేల విలువచేసే వెండి తీర్థం గిన్నెను దేవాలయ చైర్మన్ అని రెడ్డి రాజేందర్ రెడ్డి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యుడు దావుల గోపాల్, దావుల లింగయ్య, మల్లికార్జున్ నవీన్ సోమయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దుఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 26, ,ప్రభాతవార్త



సమీకృత కార్యాలయాల సముదాయంలో (సోమవారం) ఈ నెల 27 వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరి యంలో ఎ 4 మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన లక్కీ డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు.

## నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులవుతున్న యువత



బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన చూసి యువత పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండలంలోని అన్నం పట్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు బూర నరసయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవనీతి రహిత పాలనకు ముఖ్యంగా యువత పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, మండల యువ మోర్చా అధ్యక్షుడు వంశీ గౌడ్, బలరాం, కొలను లక్ష్మారెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాంపల్లి రేణుక, కడెం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ కార్యక్రమాల్లో దూసుకుపోతున్న ఎన్ఎస్ఎస్

### శిబిరాల నిర్వహణతో ప్రత్యేక గుర్తింపు అందరి ప్రశంసలను పొందుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నడిగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

:సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ దూసుకుపోతుంది. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రతి సంవత్సరం శీతాకాల శిబిరాలను నిర్వహించి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి సంవత్సరం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని సదరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మురుగు కాలువలను శుభ్రం చేయటం, భవనాలకు సున్నవేయడం, గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించడం, పలు అంశాలపై ప్రజలను చైతన్య పరచడం, అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. నడిగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు కూడా ప్రతి సంవత్సరం యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు.ఎన్.ఎస్.ఎస్ అనేది భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ పథకం. ఇంటర్ బోర్డు స్థాయిలో 11వ , 12వ తరగతి కళాశాలల విద్యార్థులు ,డిగ్రీ, విశ్వవిద్యాలయ స్థాయిలో వివిధ ప్రభుత్వ నేతృత్వంలోని సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశాన్ని అందిస్తుంది ఈ పథకం. లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్నారు.స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం స్వభావాన్ని అభివృద్ధి చేయడం పథకం ఉద్దేశం. విద్యను ఆర్జించే వయసులోని యువతి, యువకులలో సేవాభావం, దేశభక్తి,సామాజిక స్పృహను కల్పించేందుకు జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొదలుపెట్టింది.1969 సంవత్సరంలో 37 విశ్వవిద్యాలయాలకే పరిమితమైన ఈ పథకంప్రస్తుతం 657కు పైగా విశ్వవిద్యాలయ పరిధిల్లో 38 లక్షల 74 వేల మంది వాలంటీర్లతో కొనసాగుతుంది.ఎన్.ఎస్.ఎస్ నేతృత్వంలోని సమాజ సేవ ద్వారా దేశానికి సేవ చేయాలని ఎంచుకునే యువ స్వచ్ఛంద సేవకులు ఎన్ఎస్ఎస్ బ్యాడ్జిను గర్వంగా పేదవారికి సహాయం చేయడం పట్ల బాధ్యతాయుతంగా ధరిస్తారు. ఎన్ఎస్ఎస్ బ్యాడ్జిలోని 8 బార్(స్పోక్స్)లను కలిగి ఉన్న కోణార్క చక్రం రోజులోని 24 గంటలను సూచిస్తుంది. ఇది ధరించిన వ్యక్తి దేశ సేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉండాలని గుర్తుచేస్తుంది. బ్యాడ్జిలోని ఎరుపు రంగు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రదర్శించే శక్తి స్ఫూర్తిని సూచిస్తుంది. నీలం రంగు మానవజాతి సంక్షేమం కోసం తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది. నా కోసం కాదు నీకోసమే (నాట్ మీ బట్ యు) ఎన్ఎస్ఎస్ నినాదం.గ్రామాల దత్తత (ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబాటు ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తారు) ఆ గ్రామాలలో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. అంతేకాక రెగ్యులర్ యాక్టివిటీస్, ప్రత్యేక శిబిరాలు, ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు, ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్ డే క్యాంపు, జాతీయ సమైక్యత శిబిరాలు, జాతీయ సహస శిబిరాలకు ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుంది.ద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రోత్సహిస్తూ గ్రామాల్లో యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపడుతూ అందరి ప్రశంసలను పొందుతున్నారు. శీతాకాల శిబిరాలు పూర్తికాగానే విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత చదువులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యాలు, ప్రయోజనాలను విద్యార్థులకు వివరిస్తూ ఎక్కువమంది విద్యార్థులు యూనిట్ లో చేరేలా లెక్చరర్లు చైతన్య పరుస్తున్నారు.

# కోరుట్ల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న జువ్వాడి

- కోరుట్ల నియోజకవర్గానికి రూ. 37 కోట్ల 40లక్షలు
- కోరుట్ల పట్టణానికి రూ. 18 కోట్ల 70 లక్షల మంజూరీ
- నిధుల మంజూరీకి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



మాజీ మంత్రి రత్నాకర్ రావు తనయుడు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నియోజకవర్గ అభివృద్ధికై చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తాను ఎన్నికల్లో ఓడిపోయినా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఏ సమస్య వచ్చిన తన సమస్య అని భుజాన వేసుకొని వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని అట్లడుగు గ్రామాలకు సైతం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందజేస్తూ గ్రామాల అభివృద్ధికై తనవంతు కీలకపాత్ర పోషిస్తున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్స్, ఎల్ఓసిలు, కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులతో పాటు సీసీ రోడ్లు, మురికి కాల్వలు, హైమస్ లైట్స్ ఏర్పాటుతో పాటు ప్రజలకు, పాఠశాలలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేస్తున్నారు. పల్లెలతో పాటు పట్టణాలను సైతం అభివృద్ధి చేయాలని సంకల్పించుకొని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరి తమ నియోజకవర్గ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలు కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు నిధులు మంజూరి చేయించాలని విన్నవించుకున్నారు. జువ్వాడి చేసిన కృషితో రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికై నిధులు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి మంజూరు చేసిన నిధుల్లో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికై రూ. 37 కోట్ల 40 లక్షలు నిధులు మంజూరి అయ్యాయి. రెండు మున్సిపాలిటీలకు ప్రభుత్వం రూ. 18 కోట్ల 70 లక్షల చొప్పున రూ.37 కోట్ల 40 లక్షలు నిధులు మంజూరి చేయడం జరిగింది. ఇట్టి నిధులతో పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై పలుమార్లు అధికారులతో చర్చించి దానికి అనుగుణంగా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో కూడా పూర్తిగా విఫలమైందన్నారు. కోరుట్ల మున్సిపాలిటీలో కేవలం 80 ఇండ్లు మాత్రమే నిర్మించి అవి కూడా వారి కార్యకర్తలకే కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 3000 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులందరికీ సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గడిచిన 20 నెలల వ్యవదిలో సుమారు రూ. 5 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చయిన డబ్బులను పంపిణీ అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ ప్రజలతో పాటు తనవంతు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# జనరల్ స్థానాల్లో వారే పోటీ చేసేలా అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ కేటగిరికి కేటాయించిన స్థానాల్లో కేవలం జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మహంకాళి రాజన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకోసం చేసిన ప్రయత్నాన్ని స్వాగతి స్తున్నామని తెలిపారు. ఆదివారం మహంకాళి రాజన్న జగిత్యాల లో మాట్లాడుతూ... జనరల్ కు కేటాయించిన స్థానాల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా ఆర్డినేన్స్ తీసుకురావాలన్నారుఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కేటాయించిన స్థానాల్లో ఆ సామాజిక వర్గం అభ్యర్థులు కాకుండా వేరే సామాజిక వర్గం అభ్యర్థులు పోటీ చేయకుండా పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపర్చగా ఇప్పుడు ప్రభుత్వం ఆర్డినేన్స్ తేనుండగా జనరల్ స్థానాల్లో వేరే సామాజిక వర్గాలు పోటీ చేయకుండా వారే పోటీ చేయడానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీసీలకు 42 శాతం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మేము వ్యతిరేకంకాదని చెబుతూ మా అభ్యర్థ నను పరిగణలోకి తీసుకోవాలని వారు సీ ఎం ను రాజన్న అభ్యర్థించారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో పత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం భాను వాసరే కార్తీక మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వోడ్నాల శ్రీనివాస్, లత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, దుంపేటి దేవ దాసు, సరోజన, లక్షీ ్మ, సరిత, అర్చకులు నరేష్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## ఆపి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 14 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ . అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, నాయకులు క్యాదసు నాగయ్యా చిర నరేష్, అంకం సతీష్ జైరాం సురేష్ శంకర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# ఎస్టియు జిల్లా అధ్యక్షులుగా భైరం హరికిరణ్

### -ఎస్టియు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి గా పాలెపు శివరామకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా మేకల ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిలర్లుగా మచ్చ శంకర్, సీర్ణంచ రవీందర్, శనిగరపు రవి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి సయ్యద్ సాబీర్ అలీ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సదానందం గౌడ్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా బండి శ్రీనివాస్, కచ్చు రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులుగా బోడ నంద్యా నాయక్, సుద్దాల శ్రీధర్, అఖిల్ అహ్మద్, సిరుప పూర్ణచందర్, పుప్పాల ఆత్మరామ్, పంతంగి మహేశ్, అడ్డగట్ట గంగాధర్, తాటికొండ తిరుపతి చారి, జోగ రవి, శీలం నర్సయ్య, మహిళా ఉపాధ్యక్షులు ముక్క కవిత, కొత్తగట్టు శ్రీలత, నల్ల శ్వేత, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులుగా గుండెల నరేశ్, ఆడెపు రాజశేఖర్, జిల్లా కార్యదర్శులుగా తాటిపర్తి దశరథ్ రెడ్డి, ఎండి నజ్ముద్దీన్, రాంపల్లి రాజేంద్రప్రసాద్, ఊరడి ప్రభాకర్, సంకె మహేశ్, సంగీ శంకర్, కటకం రమేశ్, మహిళా కార్యదర్శిలు కటకం కవిత, జి. ప్రేమలత, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా కటకం పరంధాం, అంతడుపుల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సంక్షేమానికి అలాగే ఎస్టియు సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# జిల్లా అధ్యక్షునిగా అక్బర్ హుస్సేన్ ఎన్నిక

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఆటో మొబైల్ మెకానిక్ వర్క్ షాప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షునిగా అక్బర్ హుస్సేన్ తన సమీప ప్రత్యర్థి సంపత్ రెడ్డిపై 11 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆటోనగర్ సాధనకు సభ్యులందరికీ సహకారంతో ముందుకెళ్తానని, ప్రతి యూనియన్ సభ్యునికి రూ.1లక్ష ప్రమాదభీమా కల్పిస్తానని, యూనియన్ సభ్యులకు రుణాలు వచ్చేలా చూస్తానని, ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని, యూనియన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం యూనియన్ సభ్యులు అక్బర్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బూటకపు తీర్మానాలు

**-ఎమ్మెల్సీ అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలి**

**-పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకర రావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు సంతకాలను ఫోర్జరీ చేశారని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచ పనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019నుండి సంఘ ఖైలా, నూతన మేనేజిమెంట్ కమిటీ అప్రూవల్ కాలేదని, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహన లోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జిఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. జిల్లా సబ్ రిజిస్ట్రార్‌ను మోసం చేసి పిఆర్‌టియు టిఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్ర తరం చేసి త్వరలోనే పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేష్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

# ఈ నెల 31న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం మహాసభలు

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఈ నెల 31న సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆర్జీ 1 ఏరియా 4వ మహాసభలు గోదావరిఖనిలో జరుగనున్నాయని సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి తెలిపారు. గోదావరిఖని సిఐటియు శ్రామిక్ భవన్ కార్యాలయంలో సంఘం ఆర్జీ 1 కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ 1లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నాలుగవ మహాసభ ఈ నెల 31న గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి అన్ని సెక్షన్ల కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షి ంచుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నప్పటికీ ఇంకా అనేక సమస్యలు పెండిరగ్‌లో ఉన్నాయని, దీనికి కారణం సింగరేణి యాజమాన్యం, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలం చేసి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, దాని గురించి ఆలోచించడం లేదని, అదేవిధంగా సింగరేణిలో లాభాల వాటా కాంట్రాక్ట్ కార్మికులకు 20వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యమించినప్పటికీ సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయ్యి గత సంవత్సరం ఇచ్చిన 5 వేలకు తోడుగా మరో 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని అన్నారు. అవి కూడా దసరా పండుగకు ముందు ఇవ్వాల్సి ఉంటే ఇప్పటికీ ఇంకా కొన్ని సెక్షన్లకు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి ఈ మహాసభల్లో నిర్ణయాలు చేయడం జరుగుతుందని, అందుకని ఆర్జీ 1 పరిధిలోని వివిధ సెక్షన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సిహెచ్.ఉపేందర్, ఇండ్ల ఓదెలు, సుధాకర్ తదితరులున్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**-పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్**

**-ఖోఖో పోటీల క్యాంప్ ప్రారంభం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. 58వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 7, 8, 9 తేదీలలో పెద్దపల్లిలోని ఐఎంఎస్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు సంబంధించిన క్యాంప్‌కు ముఖ్య అతిథులుగా సిఐ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారుల ఆసక్తి గల క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, శ్రీమాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, సీనియర్ క్రీడాకారుడు కోట శ్రీనివాస్, ఐఎంఎస్ పాఠశాల హెచ్‌ఎం జయరాజ్, రిటైర్డ్ పిడి కిష్టయ్య, సెక్రటరీ ఈర్ల సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, కోకో అసోసియేషన్ అధ్యక్షులు టి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల కుమార్, వరల్డ్ కప్ కోచ్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, డాక్టర్ భూపల్లి నారాయణ, పేట జిల్లా అధ్యక్షులు వేల్పుల సురేందర్, షఫీ, సాగర్, వరంగల్ సునీల్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## నవంబర్ 2 నుంచి గోదావరి మహా హారతి కార్యక్రమాలు

**–గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రతీ ఏటా కార్తీక మాసంలో గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నవంబర్ 2 నుంచి ప్రారంభమవుతాయని సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2న మంథనిలో, 6న అంతర్గాంలో, 9న ధర్మ పురిలో, 12న గోదావరిఖనిలో గోదావరి మహా హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ కార్యక్రమాలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిసి చైర్మన్ పదవిపి ఇతరులకు కట్టబెట్టడం అన్యాయం

**-దాసరి ఉషను పదవి నుంచి తప్పించాలి**

**-బిసి సంఘాలకు రాజీనామా చేసిన శ్రీమాన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

20 ఏళ్లుగా బిసి ఉద్యమాల్లో పాల్గొని, బహుజనులను ఐక్యం చేసే పనిలో నిమగ్నమై ఉన్న తనను సంప్రదించకుండా బిసి జెఎసి జిల్లా చైర్మన్




పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమనిజాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బిసి జెఎసి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమన్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీమాన్ ఖండిరచారు. దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్.క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ అజయ్, ముక్కెర్ల రాజేషం, రాజు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనికి చెందిన ఐరవెల్లి స్వప్న క్యాన్సర్‌తో బాధ పడుతుండగా నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మన వంద రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుంచి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం నీడ చ్వంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ బాధితురాలికి ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నమూల విజయ్ కుమార్ గౌడ్, సభ్యులు జలీల్ పాషా, బత్తిని రవి తదితరులు పాల్గొన్నారు.



# పట్టుబట్టి.. పట్నానికి సూపర్ లక్సరీ బస్సు పునరుద్ధరించిన ఓడితల ప్రణవ్..

## మూడు మండలాల ప్రజలు సర్వత్ర హర్షం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణం నుండి గతంలో 40 సంవత్సరాల పాటు వావిలాల-హైద్రాబాద్, మామిడాలపల్లి - హైద్రాబాద్, జమ్మికుంట - హైద్రాబాద్, ఉదయం, సాయంత్రం నాలుగు బస్సులు నడిచిన చరిత్ర జమ్మికుంటది. గత నాలుగు సంవత్సరాలుగా పాలకుల పట్టింపులేనితనం, అధికారుల అలసత్వంతో కలెక్షన్ లేదంటూ కుంటిసాకులు చెప్పి నాలుగేళ్లుగా హైద్రాబాద్ బస్సును జమ్మికుంట నుండి రద్దు చేయడంతో జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మూడు మండలాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు ఉదయం 5గంటలకు జమ్మికుంటలో బస్సు ఎక్కి 9గంటలకు హైద్రాబాద్ చేరుకుని, ఆసుపత్రులు, సర్కారు కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల చదువులు, వ్యాపారుల లావాదేవీలు ఎన్నో పనులు చేసుకుని రాత్రి వరకు తిరిగి వచ్చేవారు. అలాంటిది పట్టింపులేని ఒక ప్రజాప్రతినిధి వల్ల నాలుగు బస్సులు రద్దు అయినవి అని, నాలుగేళ్లు మొర పెట్టుకున్న జమ్మికుంట నుండి బస్సులు నడవలేదు. ఆరు మాసాలుగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలు వినియోగదారుల మండలి సభ్యులు ఉన్నత చదువులు చదివే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలు గ్రామాలకు చెందిన ప్రజలు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ వెంట పడి, నిత్యం ఆయనను గుక్క తిప్పుకోకుండా ఒత్తిడి చేయడంతో ఈ మూడు మండలాల ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న ప్రణవ్ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పలుమార్లు మొర పెట్టుకోవడంతో, ఆయన ఆవేదన అర్థం చేసుకున్న పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ జిల్లా ఉన్నతాదికారులు, డిపో మేనేజర్‌కు సమాచారం అందించి, జమ్మికుంట నుండి నిత్యం ఉదయం 5గంటలకు యాధివిధిగా హైద్రాబాద్‌కు నడిచేవిధంగా సూపర్ లక్సరీ బస్సును పునరుద్ధరించారు. గత నాలుగు రోజులుగా జమ్మికుంట నుండి నిత్యం బస్సు హైద్రాబాద్‌కు వెళ్తున్నదని ఓడితల ప్రణవ్ ప్రభాతవార్తకు తెలిపారు.

**సర్వత్ర ప్రజల హర్షం..**

జమ్మికుంట వ్యాపార కేంద్రం నుండి నిత్యం బలార్షా-సికింద్రాబాద్ సెక్షన్‌ల మధ్య పలు రైళ్లు నడుస్తూ ఉంటాయి. జమ్మికుంటలో ఏడు గంటలకు ఎక్కిన భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్‌కు 11గంటలకు చేరుకుంటుంది. ఉదయం 5గంటలకు జమ్మికుంట నుండి బయలుదేరి సూపర్ లక్సరీ బస్సు 9గంటలకు చేరుతుండడంతో భాగ్యనగర్‌కు వెళ్లవల్సిన ప్రయాణికులు ఎక్కువ శాతం సమయం కలిసివస్తుందని ఆర్టీసీ బస్సునే ఆశ్రయించేవారు. ముఖ్యంగా వీకేండ్ సమయంలో ప్రతి సోమవారం జమ్మికుంట బస్టాంప్ నుండే 30నుండి 40 వరకు విద్యార్థులు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకుని సోమవారం కళాశాలలకు అందడానికి బస్సును ఆశ్రయిస్తున్నారు. బస్సు ప్రారంభమైన విషయాన్ని ప్రభాతవార్త హుజురాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్‌ను ప్రశ్నించగా, సోమవారం బస్సు జమ్మికుంటలోనే ఫుల్ అవుతుందని, మిగతా రోజులలో ఎక్కువ మంది ఎక్కడం లేదని, బస్సు పున:రుద్దరించిన విషయాన్ని మూడు మండలాల ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని జమ్మికుంట నుండి బస్సు పున:రుద్ధరణ మంత్రి పొన్నం ప్రభాకర్, ఓడితల ప్రణవ్ ఆధేశాల మేరకు ప్రారంభించడం జరిగిందన్నారు. నాలుగేళ్ల తర్వాత సూపర్ లక్సరీ బస్సు పాత సమయానికే పున:రుద్దరించడంతో కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ చేసిన కృషికి ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*



నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్ ) నందు జరిగిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. సియాన్ క్యాన్సర్ క్లినిక్, శ్యామ్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో అధునాతన వైద్య పరికరాలతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో 176 మందికి ఓరల్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ పరీక్షల వైద్య సేవలు అందించారు. వీరిలో 68 మంది పురుషులు, 108 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియేషన్ ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ టి.రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించాలని ఆయన చెప్పారు. గుట్కాలు, పాన్ పరాగ్ లు, ఆల్కహాలు, ధూమపానం జోలికి వెళ్ళవద్దని ఆయన చెప్పారు. వేపుడు కూరలుకు దూరంగా ఉండాలని, ఇంటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని, నిత్యం శారీరక శ్రమ చేయాలని డాక్టర్ శ్యామ్ చెప్పారు. ఈ వైద్య శిభిరంలో టెక్నీషియన్లు దయాకర్ గడ్డం, కిరణ్ సింగ్ ,సాయికుమార్ , కే.సుజాత, ఈగ అనిల్ కుమార్, వసుంధర వోకేషనల్ విద్యార్థులు వైద్య సహకారం అందించారు. అలాగే, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానిషా రోగులకు బిపి చెకప్ చేసి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభిరంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ చెరువు నరసింహారావు, సభ్యులు షేక్. జమాల్ పాషా, మందడపు శ్రీనివాసరావు, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ,భూక్య కృష్ణ, ఎం నరసింహారావు, కోదండ రామారావు, షేక్. అబ్దుల్ రహీం, సామల మల్లికార్జునరావు, కొత్త శేఖర్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీందర్, కార్యదర్శి జీవీ రమణ గుప్తా, సభ్యులు నంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, తెల్లగొర్ల లింగస్వామి, తిరపతయ్య, కోడూరి వెంకటాచారి, మందడి వెంకటేశ్వరరావు, వల్లంచర్ల భాస్కరరావు, భాస్కర్ రెడ్డి, రమేష్ ,సైదులు, లెనిన్ ,ఖాసిం, లక్ష్మయ్య చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వానికి పట్టదా...?

## -- పంజాల రేవంత్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రాష్ట్రంలో వివిధ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా...? అని బిసి అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికి కళాశాల యాజమాన్యాలకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజా పాలనలో విద్యార్థులకు చదువులకు నిధులు లేవు కానీ, రాష్ట్రంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్వహించిన అందాల



పోటీలకు నిధులు ఎలా వచ్చాయో అని ఆయన అన్నారు. నవంబర్ 1 లోపు బకాయిలు పడ్డ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల నిధులను విడుదల చేయాలని, లేదంటే సిఎం ఇంటి ముట్టడి చేస్తాం అని ఆయన అన్నారు. విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న విద్యార్థుల ఫీజులు ఎందుకు విడుదల చేయడం లేదని అన్నారు. అన్ని శాఖలు లాగానే కమిషన్లు ఇస్తేనే విద్యాశాఖ నుండి పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ ని విడుదల చేస్తాం అన్నట్టు ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బడ్జెట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల కళాశాల యాజమాన్యాలు కాలేజీలకు తరచూ బందు పెడుతున్నారని, దీంతో పేద విద్యార్థులకు చదువులకు నష్టం వాటిల్లుతుందని, క్రమంగా చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. నవంబర్ 1 తేది వరకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాలను విడుదల చేయకపోతే బిసి ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని, మంత్రులను తిరగనివ్వమని విద్యార్థులతో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు.

# దివ్యాంగులు, వయవృద్ధుల కోసం ఉచిత సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఈనెల 28 నుండి 30 వరకు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ, అలిమ్కోల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగుల, వయోవృద్ధుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ శిబిరాలు జిల్లాలో తేది 28 నుండి 30 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాలలో అలిమ్కో నుంచి వచ్చిన టెక్నిషియన్ల బృందం ఆధ్వర్యంలో శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకారణాలు నమోదు చేసి త్వరలోనే అందిస్తారని అన్నారు. అవసరమైన దివ్యాంగులు వారి ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యుడిఐడి కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని అన్నారు. వయో వృద్ధులలైనచో ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకురావాలని, గత 5 సంవత్సరాలలో బ్యాటరీ ట్రై సైకిల్ పొందినవారు గాని, ఇతర పరికరాలు గత 3 సంవత్సరాలలో పొందిన వారు అనర్హులని అన్నారు. ఈనెల 29 బుధవారం హుజురాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఈ శిబిరం జరుగునని ఆమె తెలిపారు. సహాయ ఉపకారణాలు కావలసిన దివ్యాంగులు, వయో వృద్ధులు శిబిరంలో హాజరై పేరు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

ఇటీవల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ నెల 31 వ తేదీన చేపట్టనున్న రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) కార్యక్రమంను విజయవవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు

## కరీంనగర్ జిల్లా సైక్లింగ్ ఎంపిక పోటీలు

***కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:***

సైక్లింగ్ చేయడం వలన లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతారని కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ అన్నారు.కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ కెప్టెన్ బి మ.మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి సురభి వేణుగోపాల్ ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించినటువంటి



జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ క్రీడకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పరోక్షంగా సమాజానికి సేవ అందించగలుగుతామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం మహమ్మారి భయభ్రాంతులకు గురి చేస్తున్నదని,ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి చేయూతనివ్వాలని,కృషి చేయాలని కోరారు.కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి కార్యక్రమాలు చాలా ప్రశంసనీయమని కొనియాడారు. అండర్ 14, అండర్ 16, అండర్ 18, 21 సంవత్సరాలకు పైగా బాల బాలికలకు పోటీలను నిర్వహించడం జరిగినదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు క్రీడాకారులు నవంబర్ 1, 2న రంగారెడ్డి సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని అంబిటస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాలల యజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు..

## యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### హనుమకొండ ఎస్సై పరశురాం

***అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 11:40 గంటల నుండి మధ్యాహ్నం 1:15 గంటల వరకు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ పద్మాక్షి గుట్ట బ్రాంచ్ లో హనుమకొండ ఎస్సై పరశురాములు మాట్లాడుతు యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని అన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యత, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ అరెస్ట్,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి ఎస్సై పరశురాం తెలిపారు. పలు అంశాలపై జాగృతి పోలీస్ కళా బృందం వారు పాడిన పాటలు అందరిని ఆలోచింపచేసాయి. కార్యక్రమ అనంతరం మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగ వుంటామని కాలేజీ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యం, అధ్యాపక బృందం, పోలీస్ కానిస్టేబుల్స్, ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి డబ్ల్యూ ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్ మరియు హై స్కూల్ పిల్లలు ఇతరులు మొత్తం 300 మంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గత మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలి

***జనగామ టౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :***

కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని యూనియన్‌రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్క డిమాండ్‌చేశారు. ఆదివారం సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు విజేందర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో సీఐటీయు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్కపాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు ఇచ్చి ప్రీ ప్రైమరీ స్కూల్, పీఎం



శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. అనంతరం సీఐటీయుజిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీలపై పనిభారం పెరిగిపోతుందని, దీనిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అంగన్వాడీలకు కొత్తమొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని, ఖాళీగా ఉన్న టీచర్ల ఆయాల పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మెనూచార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలన్నారు. రికార్డులు ప్రభుత్వం సప్లయ్‌చేసి ఐదేళ్లలోపు పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌కు పంపించకుండా అంగన్వాడీ సెంటర్‌లో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీకేంద్రాలలో పక్కాభవనాలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, బీరువాలు లేక రికార్డులు భద్రపర్చుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, కేంద్రాలలో బల్లలు, కుర్చీలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతంకోసం సీఐటీయు నిరంతరం కృషిచేస్తుందన్నారు. అదేవిధంగా ఉధ్యోగ భద్రత లేక అంగన్వాడీ కేంద్రాలలో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు



రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహాసభలో సిఐటియు జిల్లా నాయకులు జోగు ప్రకాష్, యూనియన్ నాయకులు అంజుం, సంతోష, రామ తార, మంగ, పద్మ, శ్రీలత, ఉపేంద్ర, సరిత, అమరావతి, నిర్మల, వినోద, డి పద్మ, శోభ, స్వర్ణలత, సుమతి, విజయ, టి సంతోష, సిఐటియు నాయకులు కట్టగల వెంకటేష్, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీ-ఫార్మసీలో స్పాట్ అడ్మీషన్‌కోసం నోటిఫికేషన్

***ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :***

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కాకతీయ విశ్వవిద్యాలయం హన్మకొండ బి-ఫార్మసీ లో స్పాట్ అడ్మిషన్ కోసం నోటిఫికేషన్‌జారీచేసినట్లు యుసీపీఎస్సీ ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్, టీజీఇఏపీసీఇటి(బి)-2025 జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఆసక్తిగల అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉన్న ఖాళీసీట్ల కోసం అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫీజుతో యుసీపీఎస్సీ కేయూ క్యాంపస్‌లో స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చునని పేర్కొన్నారు. 9సీట్లు ఖాళీలు ఉన్నాయని, ట్యూషన్ ఫీజు రూ.45వేలు, స్పాట్ ఫీజు అర్హత కలిగిన అభ్యర్థులకు రూ.1300, అర్హత లేని అభ్యర్థులకు రూ.2100నోట్: స్పాట్ అడ్మిషన్ల ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ఎటువంటి ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు కారు అని, ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు యుసీపీఎస్సీ కాకతీయ విశ్వవిద్యాలయం వేదికగా పేర్కొన్నారు.

# కరీంనగర్ వార్త

## అంగన్వాడీ సూపర్వైజర్ బుర్ర వైష్ణవి

***తిమ్మాపూర్, ప్రభాత వార్త:***

తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన బుర్ర భూమయ్య లక్ష్మీ దంపతుల కూతురు వైష్ణవికి టీఎస్పీఎస్సీ ద్వారా అంగన్వాడి సూపర్వైజర్



గా మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకోవడం జరిగింది.వైష్ణవి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ వైష్ణవిని ఫుడ్ సైన్స్ డిగ్రీ తో పాటుగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చదివించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉద్యోగం సాధించిన వైష్ణవి. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, బంధుమిత్రులు స్నేహితులు వైష్ణవి అభినందనలు తెలియజేశారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

***మానకొండూర్, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని పోచంపల్లి, ఖాదర్ గూడెం గ్రామాలలో వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఏఎంసీ చైర్మన్ ఓదెలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, చలిగంటి సంపత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సహదేవ్, ఓదెలు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దుకలెక్టర్ పమేలా సత్పతి

***కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:***

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించే నేడు(సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరి యంలో మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ సూచించారు.

## అంబర్ ప్యాకెట్లు పట్టివేత

***ఐనవోలు,ప్రభాతవార్త***

మండల పరిధి పున్నేలు గ్రా మంలోని పలు కిరాణా దుకా ణాల్లో ఆదివారం పోలీసులు దాడులు చేసి రూ.7,525 వి లువ గల నిషేధిత అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకు న్నారు.ఐనవోలు ఎస్సై ప్నస్త శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు అదే గ్రామంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టగా కొర్ల పల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి వద్ద 43 అంబర్ ప్యాకెట్లు లభ్యం కాగా స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు నిందితుడిపై కేసు న మోదు చేసినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట రాగంపేట రేవెల్లె కురుమ పల్లె గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు ప్రతి రైతుకు సన్నాలకు 500 బోనసులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు రైతులు దీనిని వినియోగించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందుకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణారి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మునిగాల విజయ చందు గౌడ్, కడారి శంకర్ గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండలం మల్యాల, సర్వాపూర్, బలవంతపూర్, ముత్యంపేట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు, కార్యక్రమంలో మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి,నాయకులు ఆనంద్ రెడ్డి, ఆదిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, స్వామి రెడ్డి, జంగిలి హనుమంతు, విండో డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జగదీశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్షి ్మ, మల్యాల సింగిల్విండో కార్యదర్శి రుత్త శ్రీనివాస్ ,సురేష్ పాల్గొన్నారు.

## రుద్రంగిలో వాహనాల తనిఖీ

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలం వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారి రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగామద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లునిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్‌లేని వారికి జరిమానులు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూవాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగిఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు.



## గడ్డం రమేష్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ గేయ గాయకులు గడ్డం రమేష్ ను ఘనంగా సన్మానించారు ఈ మేరకు దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో నిర్వహించిన ఆటపాట ఫేస్ టు కార్యక్రమంలో ఆయన విజేతగా నిలవడంతో ఆయనను ఘనంగా సన్మానించారు ఆయన ఆధ్యాత్మిక రంగానికి పాటల రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి మరిన్ని సేవలను అందించాలని పలువురు కోరారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఉన్న అన్ని భజన మండలి ల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు ఈ కార్యక్రమంలో భజన మండలి నాయకులు చీకట్ల లచ్చయ్య దండే రవీందర్ శ్రీనివాస్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మ్యాకల తిరుపతిని సన్మానించిన చత్రపతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి కొట్టడానికి చెందిన ప్రముఖ రచయిత కవి తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల తిరుపతిని ఘనంగా సన్మానించారు ఈ మేరకు ఆయన తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడంతో ఆయన సన్మానించారు ప్రతిభకు పట్టం కట్టారని అన్నారు. గతంలో తెలంగాణ జాగృతిలో తాము కలిసి పనిచేస్తామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల జాగృతి మాజీ అధ్యక్షులు పిట్టల సత్యం పలువురు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



గ్రామాల్లో రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కోరారు. మండలంలోని కోనరావుపేట, వెంకట్రావుపేట కొండాపూర్, నిమ్మపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు గ్రామాలలోకేంద్రాలను ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సరస్వతి. సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు మందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి బాశెట్టి నాగరాజు, నాయిని ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా కర్రోళ్ల భాస్కర్, గొట్టే రుక్మిణిసత్యం.ప్రదీప్ తోటమల్లేశం లింబయ్య పెంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## లోకమాత పోచమ్మ తల్లికి వెండి కిరీటం సమర్పించిన భక్తుడు

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని ముత్యంపేట పోచమ్మ తల్లికి ఆదివారం చెట్టుపల్లి మొండయ్య, అంబవ్వ కుటుంబ సభ్యులు 2 కిలోల 250 గ్రాముల వెండితో అమ్మవారికి కిరీటం, డమరుకం, కత్తి, చేతులు తదితర వస్తువులను తయారు చేయించి కానుకగా సమర్పించారు, ఈ సందర్భంగా తన ఇంటి నుండి అమ్మవారికి సమర్పించే వెండి వస్తువులతో డబ్బు



చప్పుడు మధ్య ఆలయానికి చేరుకుని అమ్మవారికి పండ్లు, పూలతో ప్రత్యేక అలంకరణ జరిపి పూజల అనంతరం వెండి కానుకలను సమర్పించారు. అంతేకాకుండా పలువురు వివాహ కార్యక్రమాలకు సంబంధించి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహ్నిచి మొక్కలు తీర్చుకున్నారు, కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం బద్దం తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, బి ఆర్ ఎస్ నాయకులు బాలె సంజీవ్, కుమార్, విడిసి నాయకులు సామ మహిపాల్ రెడ్డి ,ముల్క మల్లయ్య, వెండి కిరీటం సమర్పించిన భక్తుడు చెట్పల్లి మొండయ్య, అంబవ్వ తో పాటు రవి, మహేష్, ఆనంద్, చట్పల్లి చక్రధర్, బాలే వంశీ పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

### వన్డేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తక్కల్లపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో నూతనంగా మంజూరైన 5 ఏం, వి, ఏ సామ్నర్థ గల అదనపు విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు మంజూరైనందున వాటిని ఈనెల 27 సోమవారం అమర్చుతున్నందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మల్యాల ఏ ఈ దయనంద్ తెలిపారు, దీని కారణంగా తక్కలపల్లి, మేడమ్ పల్లి, మానాల గ్రామాల పరిధిలో గృహ వినియోగదారులతోపాటు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇ ్నదుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సితార గ్రాండ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ హోటల్ లో ఆదివారం బిర్యానిలో చెడిపోయిన బిర్యాని అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని రేణుకుంట్ల మహేష్ మాదిగ తెలియజేసారు. ఆదివారం భాధితులు పుల్ల మహేష్ మొగుళ్లపల్లి హాస్టల్ లో ఉంటున్న వారి అబ్బాయి కోసం బిర్యానీ తీసుకువెళ్లగా ఓపెన్ చేసి వాళ్ళ బాబుకి తినిపించగా వెంటనే ఆ అబ్బాయి పూర్తిగా వామిటింగ్ చేసుకున్నాడని తెలిపారు. తీరా పూర్తిగా ఓపెన్ చేయగా బిర్యానీ మొత్తం పాడై పోయి జిగటగా చెడు వాసన వస్తూ ఉందని తెలిపారు. వెంటనే ఆ పార్సెల్ ని భూపాలపల్లి హోటల్ కి తీసుకురాగ యాజమాన్యం నిరక్ష్యంగా సమాధానం చెప్తూ ఏం చేసుకుంటావో చేసుకో అని పుల్ల మహేష్, వారి భార్య పైన దౌర్జన్యం చేసారు. తీసుకువచ్చిన పార్సెల్ కూడా గుంజుకుని దాన్ని బయట పడేసి అన్యాయం గా ప్రవర్తించారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు**

**-వేములవాడ బాల నగర్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ బాలనగర్‌లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చెర్మైన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రారంభించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలనీ,రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలనీ కోరారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని ,రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగ్గర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లతోపాటు నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్,దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, మరియు రైతులు పాల్గొన్నారు..

# వేములవాడలో ఏఐటీయూసీ నాలుగవ మహాసభ

**పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నాయకులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ 4 వ మహాసభ, వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ల్టీ. యూసుఫ్ , రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లీ. నర్సింహన్న, దిశ। పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద. సుదర్శన్, తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి. రాములు, ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల. సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న స్థాపించిన నాటినుండి నేటి వరకు ఈ జిల్లాలో రాష్ట్ర, కేంద్ర, ఏఐటీయూసీ నాయకులు సహకారం తో ఎన్నో పోరాటాలు చేసి, కొన్ని విజయాలు, హామీలు అమలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్బంగా నూతన జిల్లా కార్యవర్గ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అజ్జ. వేణు,ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, ఉపాధ్యక్షులు రీ. జు. అనసూర్య, పందుల. మల్లేశం, దుండ్రపెల్లి. రవీందర్, వడ్లూరి. కేతవ్వ, గాజుల. రాధ, కోశాధికారి బచ్చుపల్లి. శంకర్, సహాయ కార్యదర్శి గా మీసం. లక్ష్మన్, గాజుల. పోశెట్టి, భూంపెల్లి. భూంరెడ్డి, అనవేణి. భూదన్న, శ్రీరామ్. నర్సయ్య, కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలకల తిరుపతి**

చందుర్తి అక్టోబర్ 26 ప్రభాతవార్త:



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి, నర్సింగపూర్, ఆశీ రెడ్డిపల్లె, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఏఎంసి వైస్ ఛైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు ఇందూరి మధు, శ్రీనివాస్ నాయకులు బాణాల పుల్కం మోహన్, బాణాల రవీందర్ రెడ్డి ఏపీఎం పవన్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గరాజు రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో బాధితులకు అప్పగించిన పోలీసులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న ఫోన్ ని స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించినట్లు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఆదివారం ఆ ఫోను ఆచూకీ లభించడంతో దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించినట్లు తెలిపారుఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కూడా ఆమోదం పొందిన షాప్ లలోనే అమ్మాలనీ లేకపోతే ఎక్కడపడితే అక్కడ అమ్మితే అవి సైబర్ నేరగాళ్ళ చేతులలోకి వెళ్లే అవకాశం వుంది కాబట్టి జాగ్రత్త వహించాలి అని తెలిపారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన మనోహర్ రెడ్డి

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



పల్లిమక్త గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం అలిపిరి హన్మయ్య ఇటీవల మృతి చెందగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అతని వెంట పల్లిమక్త బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్, యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్,ఉపాధ్యక్షులు నందగిరి రఘు గౌడ్, వంగాల శ్రీనివాస్, నాయకులు ఎనగంటి కిషన్,నందగిరి భూమేష్ గౌడ్, చిద్రవేణి చందు, ఎనగంటి ఆనందం,చింతకుంట అనిల్, జిన్నబాను, ఆకాష్, బన్నీ, హమీద్ తదితరులు ఉన్నారు.

## ఎయిర్ పిస్టల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పులి సనిషిత

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో స్వదేశీ షూటింగ్ అకాడమీలో జరిగిన ఎయిర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో వేములవాడకు చెందిన ఉపాధ్యాయులు పులి రామ్ గోపాల్ గౌడ్ సుధారాణిల కూతురు పులి సనిషిత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ అండర్ 19 బాలికల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటి స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించి , రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సనిషిత మాట్లాడుతూ తన తల్లిదండ్రులు మరియు శిక్షకులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా స్థాయిలో రాణించి గోల్డ్ మెడల్ సాధించడం మరియు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్రస్థాయి లో కూడా ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి కి కూడా వెళ్ళి, జాతీయ స్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు మంచిపేరు తీసుకవస్తానని, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు శిక్షకుల విలువైన మెలుకువలు మరువలేనివని పేర్కొన్నారు.సనిషిత రాష్ట్ర స్థాయి ఎయిర్ పిస్టల్ షూటింగ్ కు ఎంపిక కావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు తల్లిదండ్రులు సనిషిత కు అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు

## నగదు, మెమోంటో అందుకున్న రవీంద్ర చారి

### -గ్రామస్తుల హర్షం

ఓదెల, ప్రభాతవార్త:




సమరసత కళామండలి తెలంగాణ గుర్రం జాషువా, బోయి భీమన్న, దున్న ఇద్దాసుల జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ వారు సామాజిక సమరసత ప్రాంత కళా ప్రముఖ్ బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో పద్య కవితలు,పోటీలు నిర్వహించగా ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు, కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి రాసిన పద్య కవిత "ఎక్కడుంది లోపం" గాను పోటీలో తృతీయ బహుమతి గెలుచుకున్నారు ఆదివారం గజ్వేల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో జరిగిన ప్రదర్శనలో నగదు తో పాటు నిర్వాహకులు శాలువా కప్పి మెమొంటో అందజేశారు ఈ సందర్భంగా ఎన్నో అవార్డులు అందుకున్న రవీంద్ర చారి కి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దూర ప్రాంతం నుండి అన్ని రకాల కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

## వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని మహేశ్వరం లో వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర్ సమితి వారి ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు వైభవంగా నిర్వహించారు 26 అక్టోబర్ ఆదివారం అనగా ఈరోజు చిప్పలపల్లిలోని విద్యారణ్యం లో వన భోజన మహోత్సవాని సుమారుగా 200 మంది పాల్గొన్నారు ఉదయం రుద్రాభిషేకం, గోపూజ నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేసిన తరువాత శశి భూషణ్ సోమయాజి గురువు అనుగ్రహ భాషణం ,వేద విద్యార్థులచే వేద ఆశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించారు.

## నాగారం యువకుడు సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక

### - గ్రూప్ 2 ఫలితాల్లో విజయం

### -స్థానికుల ఘన సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు ఐలేని పజ్వాన్ రావు గ్రూప్-2 పరీక్షల్లో అర్హత సాధించి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్‌గా ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు పజ్వాన్ రావు, ఆయన తల్లిదండ్రులు ఐలేని ఆనంద్ రావు, శోభలను శాలు వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పజ్వాన్ రావు నిరుపేద కుటుంబానికి చెందినవాడైనప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడని అన్నారు. ప్రజ్వాన్ రావు పలువురు యువకులకు ఆదర్శనంగా నిలిచాడని అన్నారు.కామారెడ్డిలో పోస్టింగ్ రావడం సంతోషంగా ఉందన్నారు.

## గురుకుల విద్యార్థిని ఆత్మహత్య బాధాకరం

### -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం వంగరలోని పివి రంగారావు గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని వనం శ్రీవర్షిత ఆత్మహత్య చేసు కోవడం బాధాకరమని ఆల్ ఇండియా అంబే ద్కర్ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థినీ ఆత్మహత్యపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, గురుకులాల్లో కలెక్టర్, ప్రజాప్రతినిధుల, అధికారుల పర్యవేక్షణ కొరవడిరదని అన్నారు. దీంతో సమస్యలు విలయతాండవం చేస్తూ విద్యార్థులు సమస్యలతో సతమత మవుతున్నారని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్, ప్రజాప్రతినిధులు, గురుకుల అధికారులు, విద్యాశాఖ అధికారులు నిత్యం ఆయా గురుకులాలను సందర్శిస్తూ, సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్యా బోధన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్‌సిఓఎ క్లబ్‌లో అభినయ కల్చరల్ ఆర్ట్స్ 42వ కళోత్సవాలు



గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో అభినయ కల్చరల్ ఆర్ట్స్ వారి 42వ కళోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. అభినయ సంస్థ వ్యవస్థా పకులు రేణికుంట్ల రాజమోళి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ దుర్గ కోలాట బృందం, గీత రాజ్ అకాడమి వారి కోలాట బృందం, శ్రావణి దాక్షాయని శాస్త్రియ నృత్య బృందంతోపాటు పలు బృందాలు ప్రదర్శనలు ఇచ్చాయి. పోటీల అనంతరం సాయంత్రం సభ కార్యక్రమాలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులతోపాటు అభినయ అవార్డులు, అభినయ ఆత్మీయ సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో 200 మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణ, రేణికుంట్ల సుశీల, రేణికుంట్ల రాజసులోచన, కృషి కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షులు కాసిపాక రాజమోళి, బోడకుంట వెంకట్రాజం, కాంపల్లి నర్సింగ రావు, నాట్య గురువులు కొట్టె నాగరాజు, విష్ణు, గుణశ్రీ, శ్రావణి, బట్టల గీత, అంజలి, మాధవి, సీనియర్ నటులు లేల్లెల వెంకటేశ్వర్ రావు, మేకప్ అంజిబాబు తదితరులున్నారు.

## శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గుడిసె శంకర్

వేములవాడ టౌన్, ప్రభాతవాడ:

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలు గురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రక టించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి, గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.






## ముత్తారం ఎఈగా బాధ్యతలు స్వీకరించిన దుర్శెట్టి రాజేందర్

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యుత్ శాఖ ముత్తారం ఎఈగా దుర్శెట్టి రాజేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిర్మల్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఈ దుర్శెట్టి రాజేందర్‌ను మంథని ఎడి కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎఈ రాజేందర్ మాట్లాడుతూ ముత్తారం మండలంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా విద్యుత్ శాఖ ఉద్యోగులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

### -ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్

### -ముత్తారంలో మూడు సిసి కెమరాల ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త:



నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదపడుతాయని ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో మిర్చి వ్యాపారులు మారం శ్రీను, దేవేందర్ రెడ్డి, స్థానికులు గాదం శ్రీనివాస్, రాజుల సహకారంతో 3 సిసి కెమరాలను ఆదివారం అమర్చారు. ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ సిసి కెమరాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు. సిసి కెమరాల ఏర్పాటు ద్వారా ఏదైనా నేరం జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందని, తద్వారా నేరాలను నియంత్రించ వచ్చన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పలువురు గ్రామస్తులున్నారు.

## టిబెటియన్ రిఫ్యూజీ స్వెట్టర్ మార్కెట్ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

మున్సిపల్ టి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన టిబెటియన్ రిఫ్యూజీ స్వెట్టర్ మార్కెట్‌ను కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఆదివారం ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో, సరసమైన ధరలకు ఉన్ని వస్త్రాలు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, దయానంద్ గాంధీ, మార్కెట్ లీడర్ కందిన్ తదితరులున్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## -కవి, రచయిత, గాయకులు చెన్నాడి వెంకట రమణారావు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కవి రచయిత గాయకులు చెన్నాడి వెంకటరమణారావు పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణం కార్యక్రమాన్ని మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తుండగా ఈ ఆదివారం ముఖ్య అతిథిగా ప్రముఖ కవి ,రచయిత, గాయకులు చెన్నాడి వెంకట రమణారావు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, మరియు సౌభ్రాతృత్వం ప్రతి పౌరుడికి వాస్తవంగా ఉండాలని. ఆయన అంటరానితనాన్ని నిర్మూలించి, దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. న్యాయమైన, సమానత్వం గల సమాజాన్ని సృష్టించాలని ఆయన ఆశించారన్నారు, ఆయన దేశానికి దిక్సూచి అని ఏ కులానికో మతానికో ప్రాంతానికో పరిమితమైన వారు కాదని అంబేద్కర్ అందరి వాడన్నారు. ఈ కార్యక్రమలో అంబేద్కర్ సన్ఘం అధ్యక్షులు చెవుల మద్ది సంతోష్, అధ్యాపకులు కొండ్ర తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు, మాజీ సర్పంచ్ కచ్చు లక్ష్మికొమురయ్య, అడ్వకెట్ చిర్ర దిలీప్, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, నర్స య్య, జైరిపోతుల నరేష్, ఎరవేణి కన్ను, భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య, గంగాధర మధుసూదన్, జైరిపోతుల అనిల్, కొండ రామచంద్రం గౌడ్, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# బారాస హయాంలోనే అవినీతి జరిగింది

ధర్మపురి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బారాసకు లేదని, రాష్ట్రంలో పదేండ్లు పాలించిన బారాస హయాంలోనే అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ విమర్శించారు. ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్ ను ఉద్దేశించి దండుపాళ్యం సినిమాతో మాట్లాడారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇట్టి విషయంలో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిద్దిపేటకు వెళ్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని, హరీష్ రావు మాట్లాడిన మాటలను ఖండిస్తూ, అవసరమైతే చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారని అన్నారు. అలాగే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను ఖండించారు. బిఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సంపాదించిన అవినీతి సొమ్ముతో పలు సందర్భాల్లోని ఉప ఎన్నికల్లో



ఇష్టానురీతిగా ఖర్చు చేశారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బారాస నాయకులు విమర్శించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు రవీందర్, నిశాంత్ రెడ్డి, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, అప్పం తిరుపతి, స్తంభం కాడి గణేష్, రఫీయొద్దీన్, బొల్లారం పోచయ్య ,సుముక్, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్, పిసిసి సేవాదళ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెట్టుపల్లి పట్టణంలోని ఇంద్రనగర్ లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, అనంతరం జాతీయ జెండాను సేవాదళ్ జిల్ల అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అండగా ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుదన్నారు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సురేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్టీసీనియర్ నాయకులు కరుణాకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ట్రస్ట్ చైర్మన్ సంతోష్ రెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, పూదరి నర్సాగౌడ్, షేక్ మహ్మద్, నునుగొండ నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ గోరుమంతల మారుతి, పుల్కం శివ, రాజగోపాల్, ఇల్లెందుల రమేష్ ,బర్ల వంశీ ,సోమిరెడ్డి శివ ప్రసాద్, ప్రవీణు, నితిన, వంగ వేణు జాకీర్, పొన్నాల ఎలేష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు కోర్టులు మంజూరు కాగా పలు ప్రదేశాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి అన్నారు.

# ధర్మపురి వార్త

## బుగ్గారం మండల కేంద్రంలో పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో వివాహాలతో పాటు పలువురి ప్రాపర్మర్శించారు మండలంలోని మద్దునూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముంజల. కొమురెల్లి గౌడ్ కుమారుని రిసిప్సన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం బుగ్గారం కేంద్రంలో తూరి చర్ల శంకర్ శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మల బోనాల లో పాల్గొన్నారు బిఆర్ఎస్ పార్టీ మాజీ మహిళ మండల అధ్యక్షురాలు నన్నే విజయ అమ్మగారు మరణించిన విషయం తెలుసుకొని పరామర్శించారు కార్యక్రమములో బుగ్గారం బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



కార్థీక మాసం, శుక్లపక్షం పంచమి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కోవడంతో ఆదివారం దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో గోదావరి స్నానాలు ఆచరించి, శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాల యాలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. క్షేత్రంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల రద్దీ కనిపించింది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణంలోని దీన దయాల్ నగర్ కు చెందిన ప్రవీణ్ (18) తన స్నేహితుడు నవీన్ తో కలిసి ఆదివారం సాయంత్రం మోటార్ సైకిల్ పై వెంకట్రావు పేట నుండి మెట్ పల్లి పట్టణానికి వస్తున్న క్రమంలో అయ్యప్ప గుడి సమీపంలో నేషనల్ హైవే పై వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ రాపాని ప్రవీణ్ మోటార్ సైకిల్ కు ఢీకొట్టగా ఇద్దరు వ్యక్తులు బండితో సహా కింద పడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన ప్రవీణ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించాడు నవీన్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# పట్టించుకుంటే పర్యాటక కేంద్రం

◆గోదావరి తీరాన 900 ఎకరాల కుర్రు ప్రాంతం

◆గతంలో ప్రతిపాదనలు రూపొందించిన పర్యాటకశాఖ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





చుట్టు నీటి ప్రవాహం మధ్యలో విశాలమైన కుర్రు (ద్వీపం) ప్రాంతం, దట్టమైన చెట్లతో వన్యప్రాణుల సంచారం, ఆహ్లాదకర వాతావరణంతో ఆ ప్రదేశం చూడ ముచ్చటగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లోని దిండి, దివిసీమ, పాపికొండలకు తీసిపోని విధంగా ఈ ప్రదేశం కనిపిస్తోంది. జిల్లా జగిత్యాల, ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారు నుంచి గోదావరి నది ప్రవహిస్తోంది. గోదావరి మధ్యలో 900 ఎకరాల విస్తీర్ణంతో కుర్రు ఉంది. ఈ ప్రాంతానికి పులి కుర్రుగా పేరుంది. వేసవి సెలవుల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. గతంలో ఈ ప్రదేశంలో సినిమా షూటింగులు సైతం జరగడం విశేషం. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ఉద్భవించిన గోదావరి నది నిజామాబాద్ జిల్లాల మీదుగా ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్ వద్ద జగిత్యాల జిల్లాలోకి ప్రవహిస్తోంది. మండల కేంద్రానికి 10 కి.మీ. దూరంలో వేములకుర్తి, బర్దిపూర్ సమీపంలో గోదావరి నది మూడు పాయలుగా విడిపోయి నీరు ప్రవహిస్తోంది. దీంతో మధ్యలో విశాలమైన కుర్రు ప్రాంతం ఏర్పడింది. కుర్రుకు అవతలి వైపు నిర్మల్ జిల్లా ఉంటుంది. పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ తోపాటు నిజామాబాద్ జిల్లాలకు పర్యాటక కేంద్రంగా అందుబాటులోకి వస్తుంది. ఎస్ ఆర్ ఎస్పీ ప్రాజెక్టులోకి పరిమితికి మించి నీరు చేరినపుడు గోదావరిలోకి నీటిని వదులుతారు. ఆ సమయంలో సమీప గ్రామాలు, వ్యవసాయ భూములు ముంపునకు గురి కాకుండా ఈ మూడు పాయల నీటి ప్రవాహం దోహదపడుతోంది. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని అప్పటి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అప్పటి జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీకేషొట్కర్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రదేశాన్ని చూసి మంత్రముగ్దుడైన ఆయన పర్యాటక కేంద్రంగా ఆమోద యోగ్యంగా ఉంటుందని ప్రభుత్వానికి నివేదించారు. తదానంతరం పర్యాటకశాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదన రూపొందించి అందించడం జరిగింది.

▶పట్టించుకుంటే పర్యాటక కేంద్రం

ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి కుర్రుప్రాతం మెదలై నిర్మల్ జిల్లా పోన్కల్ మధ్య గోదావరి నదికి మూడుపాయల నడుమ 900 ఎకరాల భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఇక్కడ పర్యాటక కేంద్రంతో పాటు అతిథి గృహాలు, హోటల్ లు ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు అధునాతనమైన పార్కు అదే విధంగా జింకలు, ఇతరత్రా పక్షులు, జంతువులకు ప్రత్యేక పార్కులను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అదే విధంగా కుర్రు ప్రాంతం చేరుకోవడానికి బోట్లు లేదా వంతెన ఏర్పాటుచేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ది చేయడం ద్వారా నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, కొమరంభీం జిల్లాల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడం జరుగుతోంది. పర్యాటక, రెవెన్యూ అధికారుల ప్రతిపాదనకు అనుగుణంగా ప్రభుత్వం ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేస్తే పులికుర్రు మరో దిండిని మరిపిస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

▶పర్యాటక కేంద్ర ఏర్పాటుతో ఈప్రాతం అభివృద్ధిలో భాగం అవుతుంది



**దేశెట్టి రాజరెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టూరిజంశాఖలు ఈ ప్రాంతంపైన దృష్టిసారించి 900 ఎకరాల కుర్రు స్థలంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తే తెలంగాణ అభివృద్ధిలో ఈప్రాతం ఒభాగం అవుతోంది. ఈ ప్రాంతాన్ని ఉన్నత అదికారులు పరిశీలించి ప్రభుత్వంకు నివేదిక మరో మారు పంపి పర్యాటక కేంద్రం ఏర్పాటు చెయ్యలి.

▶టూరిజం శాఖ అధికారులు పరిశీలించాలి



**గుజ్జ గంగాధర్**

తెలంగాణ టూరిజం శాఖ ఉన్నత అధి కారులు స్పందించి గతంలో జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీకేష్ లట్కర్ అందజేసిన నివేదికను మరోసారి పరిశీలించి కుర్రు ప్రాంతాన్ని పర్యటక కేంద్రం ఎర్పాటు కోసం కృషి చేయాలని కోరారు.

# రోళ్ల వాగు ప్రాజెక్ట్ జాప్యానికి గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులే కారకులు

-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే పెండింగ్ బిల్లులు చెల్లింపు

-మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



రోళ్ల వాగు ప్రాజెక్ట్ జాప్యానికి కారణం గత ప్రభుత్వ ప్రతి నిదులే కారకులు అని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారుసారంగపూర్ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులే రోళ్లవాగు జాప్యానికి కారకులే కారణమన్నారుసారంగాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయడానికి కి.శే మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లారెడ్డి చాలా కృషి చేశారన్నారుసారంగాపూర్ మండలంలో 2 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారుబీర్పూర్, సారంగాపూర్ మండలాలకు గుర్తింపు వచ్చింది అంటే దానికి కారణం కమ్మునూరు కలమడుగు గ్రామాల మధ్యలో గల గోదావరి నదిపై గల బ్రిడ్జిమన ప్రాంతానికి వాణిజ్యపరంగా మేలు కలిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వుట్నూరు కడెం జన్నారం ప్రాంత గిరిజనులకు ఆదివాసులకు విద్య వైద్య సదుపాయాలకు ఉత్తర ద్వారం తలుపులు తెరిచినట్లయిందన్నారురాజుల చెరువు (రోల్లవాగు) ను శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూషన్ కాల్వల ఏర్పాటు సమయంలో బీర్పూర్ ప్రాంతంతో పాటుగా ధర్మపురి మండలానికి సాగునీటి ఎద్దటి కలగకుండా చూడాలని ఈ రాజుల చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 0.25 గిలీది నిలువ సామర్థంతో రోళ్లవాగు ప్రాజెక్టుగా రూపొందించి ఎస్సారెస్పీలో ఇది అంతర్భాగంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా దీన్ని రూపొందించడం జరిగిందన్నారు సాగునీటితో పాటుగా త్రాగునీరు కూడా అందించాలని రక్షిత మంచినీటి సరఫరా చేయాలని ఈ ఫిల్టర్ బెడ్ సౌకర్యం ఎక్కడ లేకుండే కానీ బీర్పూర్ లో ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమం లో సారంగాపూర్, బీర్పూర్ మండల అధ్యక్షులు కొండ్రా రాంచంద్రా రెడ్డి, శుభాష్, బీర్పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేష్ నాయకులు ఆకుల రాజిరెడ్డి, జితేందర్ యాదవ్, శంకర్, కొక్కు గంగారం, ఉపేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# యదేచ్ఛగా టేకు చెట్లు నరికివేత

-పట్టించుకోని అధికారులు?

జగిత్యాల రూరల్-ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ అడవి ప్రాంతంలో అక్రమంగా టేకు చెట్లు నరికి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం ఇదంతా అటవీ శాఖ అధికారులకు తెలియకుండానే టేకు అక్రమ రవాణా జరుగుతుందా? టేకు చెట్లు ఉన్న ప్రాంతంలో నిఘా పెట్టవలసిన అటవీ అధికారులు ఎందుకు ప్రత్యేక దృష్టి పెట్టలేక పోతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు కొందరు అక్రమార్కులు అత్యంత విలువ గల టేకు దుంగలను అక్రమంగా నరికి వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని చుట్టుపక్కల గ్రామస్తులు చర్చించుకుంటున్నప్పటికీ అటవీ అధికారులకు తెలియకపోవడం విడ్డూరం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ టేకు చెట్ల నరికివేత రవాణా అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# రైతన్న మేలు కోరే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

-పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, ఎప్పుడు రైతుల మేలు కోరుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. 8 శాతం తేమతో రూ.8110 పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, డిఎంఓ ప్రవీణ్ రెడ్డి, భూత గడ్డ సంపత్, జడల సురేందర్, బొద్దుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కడవ వెంకటేశం తదితరులున్నారు.

# ఓదెలలో రోడ్డుపై ప్రమాదకరంగా గొయ్యి

ఓదెల, ప్రభాతవార్త:





ఓదెల మండల కేంద్రంలో ఓదెల నుండి కనగర్తి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పై గొయ్యి పడడంతో ప్రమాదకరంగా మారింది. ఓదెల గ్రామంలో ఒర్రగడ్డ సమీపంలో ప్రధాన రహదారికి కల్వర్టు కట్టగా ఆ కల్వర్టుకు పెద్ద గొయ్యి పాడడంతో ప్రమాదకరంగా మారింది ప్రయాణం చేసే ప్రజలు వాహనదారుల భయభ్రాంతులకు గురవుతున్నారు నిత్యం ఈ రహదారి వెంట వందలాది వాహనాలు నడుస్తూ ఉంటాయి గమనించకుండా వెళ్తే ప్రమాదం తప్పదని అదేవిధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు